జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## అలాంటి ట్రాప్‌లో పడొద్దు

- ఇరాన్‌లో జాబ్ ఆఫర్లపై కేంద్రం వార్నింగ్
- భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.
- ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం
- పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి
- ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు.

# చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం

- కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు
- ఉద్యమంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ
- మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




**మాచర్ల**

చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర%-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టాం. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తాం. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో - మిగతా3లో



## ప్రజారోగ్యానికి ఏటా రూ. 25 వేల కోట్లు ఖర్చు

- సీజనల్ వ్యాధులు గతంలో కన్నా తగ్గాయి
- పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి
- సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడు**

ప్రజారోగ్యానికి ఏటా రూ. 25 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణ ఉర్దూ పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా విద్యార్థులచే - మిగతా3లో



## ఉగ్రవాద కుట్ర భగ్నం

- జమ్మూకశ్మీర్‌లో చైనా గ్రెనేడ్లు స్వాధీనం..
- పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం
- 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం
- సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం

## విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

- హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు
- 'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది
- ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు
- మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి
- విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది
- కాంగ్రెస్ విధానాలతో యువతకు హాని
- కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని విస్మరించింది.



## రైతులకు ఇబ్బందులు రానీయం

- ఉల్లి రైతులను ఆదుకున్నందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు
- రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**అమరావతి**

కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు - మిగతా3లో



## మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

- ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా
- విజయ్ సంచలన వ్యాఖ్యలు
- ఎల్‌టీటీఐ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు
- "ఈళం తమిళులు మన సంతతి వాళ్లు
- వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే..
- తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు.
- "మేం డీఎంకేలా ప్రభుత్వంలా సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం

# ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం

- నవంబర్ 14, 15 తేదీల్లో వైజాగ్‌లో సిఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి
- మంత్రి కందుల దుర్గేష్



**బెంగళూరు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక, ఆతిథ్య రంగాలకు స్వర్గధామం అని, ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, హెటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు స్పష్టం చేశారు. బెంగుళూరులోని హెటల్ కాన్రాడ్ లో సెప్టెంబర్ 18%-%20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హెటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా 55వ వార్షికోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, నోడల్ ఆఫీసర్ (పెట్టుబడులు) సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుస్థిర పర్యాటక అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు, నూతన - మిగతా3లో

## అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్

- వీసా ఫీజుపై అమితాబ్ కాంత్
- "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది.
- భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది
- అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది"



## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

- సిరియా వలసదారులకు అమెరికా ఆదేశం
- సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హెూదాను రద్దు
- 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా.
- లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరిక



# విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

గాంధీనగర్: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు.

ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశంలో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నామన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు



చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

కాంగ్రెస్ విధానాలతో యువతకు హాని

'భారతదేశంలో సామర్థ్యానికి ఎప్పుడూ కొరత లేదు. అయితే కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని విస్మరించింది. అందుకే స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నుండి ఏడు దశాబ్దాల తర్వాత కూడా భారతదేశం నిజంగా దక్కించుకోవలసినది సాధించలేకపోయింది. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి.. చాలా కాలం పాటు కాంగ్రెస్ దేశాన్ని లైసెన్స్ రాజ్‌లో బంధించి, ప్రపంచ మార్కెట్ల నుండి ఒంటరిగా ఉంచింది. తరువాత.. ప్రపంచీకరణ యుగం ప్రారంభమైనప్పుడు కాంగ్రెస్ కేవలం దిగుమతుల మార్గాన్ని అనుసరించింది. అప్పుడు కూడా వేల కోట్ల విలువైన కుంభకోణాలకు పాల్పడింది. ఇటువంటి విధానాలతో కాంగ్రెస్ మన దేశ యువతకు తీవ్ర హాని కలిగించింది' అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో 'సముద్ర సే సమృద్ధి' కార్యక్రమంలో పాల్గొన్నారు. గుజరాత్‌లో మౌలిక సదుపాయాలు, సముద్ర రంగాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెట్టి రూ.34,200 కోట్లకు పైగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రధానమంత్రి భావ్‌నగర్‌లో జరిగిన సభలో ప్రసంగించారు. 'నా పుట్టినరోజున శుభాకాంక్షలు పంపిన దేశవిదేశీయులందరికీ కృతజ్ఞతలు. విశ్వకర్మ జయంతి నుండి గాంధీ జయంతి వరకు, దేశవ్యాప్తంగా సేవా పఖ్వాడాను జరుపుకుంటున్నారు. గత మూడు రోజుల్లో సేవా పఖ్వాడా కింద పలు కార్యక్రమాలు జరిగాయి. గుజరాత్‌లో ఇప్పటివరకు రక్తదాన శిబిరాల్లో లక్ష మంది రక్తదానం చేశారు. అనేక నగరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలో 30 వేలకు మించిన ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. నవరాత్రి పండుగ ప్రారంభం కానున్న సమయంలో నేను భావ్‌నగర్‌కు వచ్చాను. ఈసారి జీఎస్‌టీ తగ్గింపు కారణంగా మార్కెట్లు మరింత ఉత్సాహంగా ఉంటాయని భావిస్తున్నాను. ఈ పండుగ వాతావరణంలోమనం 'సముద్ర సే సమృద్ధి' పండుగను జరుపుకుంటున్నాం. నేడు భారతదేశం 'విశ్వబంధు' స్ఫూర్తితో ముందుకు సాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతర దేశాలపై ఆధారపడాల్సి రావడం. ఇదే మన అతిపెద్ద శత్రువు, ఈ శత్రువును మనం ఓడించాలి. విదేశాలపై ఆధారపడటం ఎంత ఎక్కువగా ఉంటే, దేశం అంతగా వైఫల్యం చెందుతుంది. . ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశం ఆత్మనిర్భర్ భారత్‌గా మారాలి' అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

కోలీవుడ్ అగ్ర నటుడు, తమిళగ వెట్రి కగళం అధినేత విజయ్ చేసిన వ్యాఖ్యలు తమిళనాట రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఎల్‌టీటీఐ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు గుప్పించారాయన. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యలో ప్రభాకరన్ మాస్టర్ మైండ్ అన్న విషయం తెలిసిందే.

వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా విజయ్ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార యాత్రలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో శనివారం నాగపట్టణంలో జరిగిన టీవీకే ప్రచార సభలో విజయ్ భావోద్వేగంగా ప్రసంగించారు. "ఈళం తమిళులు మన సంతతి వాళ్లు. వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే.. తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు. ఆయన(ప్రభాకరన్‌ను ఉద్దేశించి..) వాళ్లకు తల్లి లాంటి ప్రేమను పంచారు. శ్రీలంక తమిళుల కోసం మనం గొంతెత్తడం మన బాధ్యత" అని ప్రసంగించారు.

నాగపట్టణం శ్రీలంక సమీపంలో ఉండడం.. ఈళం తమిళుల సమస్య కారణంగా మత్స్యకారుల జీవనోపాధి తీవ్రంగా ప్రభావితం కావడం వల్ల విజయ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోంది. అదే సమయంలో మత్స్యకారుల సమస్యలపైనా ఆయన మాట్లాడారు. "మేం డీఎంకేలా ప్రభుత్వంలా సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం. ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా అని అన్నారు. మత్స్యకారుల జీవితాలు ఎంత ముఖ్యమో.. ఈలమ్ తమిళుల జీవితాలు కూడా మాకు అంతే ముఖ్యం అని అన్నారాయన.

అయితే శ్రీలంక తమిళులకు విజయ్ మద్దతు ప్రకటించడం ఇదేం తొలిసారి కాదు. శ్రీలంక అంతర్యుద్ధ (2008 చివరి నుంచి 2009 మే వరకు) సమయంలో ఉత్తర శ్రీలంకలోని ముల్లివాయ్కాల్ ప్రాంతంలో సైన్యం చేతిలో తమిళులు ఊచకోతకు గురికావడం తీవ్ర దుమారం రేపింది. దీనికి



నిరసగా చెన్నైలో జరిగిన నిరాహార దీక్ష కార్యక్రమంలో విజయ్ పాల్గొని శ్రీలంక తమిళులకు సంఘీభావం ప్రకటించారు. అయితే ఆ సమయంలో శ్రీలంక తమిళులకు మద్దతు ఇవ్వడం అంటే ఎల్‌టీటీఈకి మద్దతు ఇచ్చినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. కానీ.. గతంలో కరుణానిధి సహా తమిళనాడుకు చెందిన ఏ రాజకీయ నేత కూడా నేరుగా ప్రభాకరన్‌పై ఈ స్థాయిలో ప్రశంసలు గుప్పించిన దాఖలాలు లేవు. ప్రభాకరన్‌ను తాను ఉగ్రవాదిగా చూడడని.. అయితే ఈళం తమిళుల కోసం ఎల్‌టీటీఈ లక్ష్యాలు గొప్పవే అయినా.. ఆచరించే పద్దతులు సరికావంటూ కరుణానిధి బహిరంగంగానే చెబుతుండేవారు. అలాంటి విజయ్ ఇప్పుడు బహిరంగంగా ప్రభాకరన్‌పై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.

**విజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రియాక్షన్**

విజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ స్పందిస్తూ.. ప్రభాకరన్ %ూబుజు% అధినేతగా, భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నిన వ్యక్తి అనే విషయం గుర్తుంచుకోవాలి. అలాంటి వ్యక్తిని పొగడటం భారత ప్రజల భావోద్వేగాలను దెబ్బతీయడమే. పైగా ఎల్టీటీఈపై భారత ప్రభుత్వ నిషేధం ఉంది. అలాంటప్పుడు ఆ గ్రూప్ అధినేతను పొగడడం చట్టపరంగా, నైతికంగా అనుచితం అని మాణికం ఠాగూర్ అన్నారు.

**ఎల్‌టీటీఈ ప్రస్థానం**

(లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈళం) అనేది 1976లో స్థాపితమైన ఒక సాయుధ సంస్థ. శ్రీలంకలో స్వతంత్ర తమిళ ఈళం ప్రాంతం కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసింది. ఫలితంగా ఆ సంస్థకు, సైన్యానికి మధ్య జరిగిన అంతర్యుద్ధంలో వేలాది శరణార్థులుగా భారత్‌కు వచ్చారు. అయితే.. ఆ సమయంలో భారత ప్రధానిగా ఉన్న రాజీవ్ గాంధీ ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్ (%ఖ్రాఖఖీ%) పేరిట సైన్యాన్ని శ్రీలంకకు పంపించారు. మూడేళ్లపాటు అది ఆ సాయుధ సంస్థతో యుద్ధం చేసి 1990లో భారత్‌కు తిరిగి వచ్చేసింది. అయితే.. ఈ చర్యను ద్రోహంగా భావించిన ఎల్‌టీటీఐ ప్రతీకారం కోసం ఎదురు చూసింది.

1991లో శ్రీపెరంబుదూర్‌లో ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన రాజీవ్ గాంధీ.. మానవ బాంబు జరిపిన ఆత్మాహుతి దాడిలో మరణించారు. ఈ ఘటన తర్వాత అప్పటి భారత ప్రభుత్వం ఎల్‌టీటీఈని నిషేధించింది. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు %ూబుజు% అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ మరియు ఆయన ఇంటెలిజెన్స్ చీఫ్ పొట్టు అమ్మన్ కలిసి కుట్ర పన్నినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే.. రాజీవ్ గాంధీని తామే హతమార్చినట్లు ఎల్‌టీటీఈ ఏనాడూ అధికారికంగా ఒప్పుకోలేదు. అలాగని ఖండించనూ లేదు. చివరకు 2009లో శ్రీలంక సైన్యం చేతిలో ఎల్‌టీటీఈ ఓడిపోవడమే కాకుండా.. ఆ గ్రూప్ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ హతమయ్యారు. అప్పటితో %ూబుజు% అంతరించిపోయింది.

# అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్

ఇంటర్నెట్‌డెస్క్: హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ఆ చర్య అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు. "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుంది. ప్రపంచస్థాయి ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గురుగ్రామ్‌కు వచ్చేస్తాయి. దాంతో భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది. అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది" అని అమితాబ్‌కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**ట్రంప్ చర్యను ఖండిస్తోన్న యూఎస్ ప్రముఖులు..**

ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటుచేయడంలో సహాయపడిన అధిక



నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోంది.. యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి

హెచ్-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోంది. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లను అణచివేస్తుంది. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుంది..అజయ్ భుటోరియా, జోబైడెన్ మాజీ సలహాదారు

ఈ నిర్ణయం దురదృష్టకరమని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ (%ఖూూ%) విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్‌లు ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దాంతో ఆ సంస్థలు వారిని నియమించుకునేందుకు మొగ్గు చూపకపోవచ్చని తెలుస్తోంది

## మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో దారుణం

**ఇంపాల్ :** మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో దారుణం ఘటన వెలుగు చూసింది. అస్సాం రైఫిల్స్‌కు చెందిన వాహనంపై కొందరు గుర్తుతెలియన వ్యక్తులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఇంఫాల్ నుంచి బిష్ణుపూర్‌కు శుక్రవారం సాయంత్రం పారామిలిటరీ దళాల 407 టాటా వాహనం బయల్దేరాయి. వారు ప్రయాణిస్తున్న వాహనం నంబోల్ సబెల్ లీకాయ్ ప్రాంతంలోకి రాగానే కొందరు గుర్తు తెలియని ముష్కరులు సైనికుల వాహనంపై కాల్పులు జరపడం స్టార్ట్ చేశారు. తమ దగ్గర ఉన్న తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. ఈ ముష్కరుల దాడిలో సుమారు అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు సిబ్బంది అమరులయ్యారు. మరో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఇంఫాల్‌లోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఖీఎటూ)కి తరలించారు. ప్రస్తుతం వారకి అక్కడ చికిత్స అందిస్తున్నారు. ఈ విషయాన్ని భారత సైన్యం ఒక అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించింది.అయితే ప్రస్తుతానికి, ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు. సైనికులపై ఈ దాడికి పాల్పడిన సాయుధ వ్యక్తులను పట్టుకోవడానికి ఆర్మీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు ఈ ఘటనపై మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా స్పందించారు. ఆయన ఈ దాడిని ఖండిస్తూ, విధి నిర్వహణలో మరణించిన సైనికుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అలాంటి ట్రాప్‌లో పడొద్దు



**ఇంటర్నెట్‌డెస్క్:** ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి.. భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా వీటిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అలాంటి ట్రాప్‌లలో పడొద్దని హెచ్చరికలు జారీ చేసింది. 'భారతీయ పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం' అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ హెచ్చరించారు.

**ఐరాసలో పాక్ సింధు జలాల ప్రస్థావన.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్**

ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. హరియాణాలో ఇమిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు అమన్ అనే వ్యక్తి కేరళకు చెందిన హిమాన్షు మాథుర్‌కు పరిచయమయ్యాడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. కొంత డబ్బు తీసుకొని ఇరాన్ తీసుకెళ్లాడు. అక్కడ ఓ గ్యాంగ్ వీరిని కిడ్నాప్ చేసింది. అమన్ కూడా ఆ గ్యాంగ్‌లో భాగమేనని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మాథుర్ కుటుంబానికి కిడ్నాపర్‌లు ఫోన్ చేసి రూ.కోటి డిమాండ్ చేయగా.. చివరకు రూ.20 లక్షలు తీసుకొని విడుదల చేశారు. అంతకుముందు కూడా ముగ్గురు భారతీయ యువకులు టెహ్రాన్‌లో ఇలానే కిడ్నాప్‌కు గురయ్యారు. ఉద్యోగం కోసం ఏజెంట్ల సాయంతో దిల్లీ మీదుగా ఆస్ట్రేలియాకు బయలుదేరిన యువకులను ఇరాన్‌లో ఓ ముఠా వారిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి పోలీసుల సాయంతో బందీలుగా ఉన్న యువకులను విడిపించారు.

## ఉగ్రవాద కుట్ర భగ్నం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. చైనా గ్రెనేడ్లతోపాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద కార్యకలాపాల కోసం తరలించేందుకు వాటిని అక్కడ దాచినట్లు భద్రతా సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు. సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా, కశ్మీర్‌లోని ఏడు జిల్లాలైన శ్రీనగర్, బారాముల్లా, అనంత్‌నాగ్, కుప్వారా, హంద్వారా, పుల్వామా, షోపియన్‌లో జమ్ముకశ్మీర్ పోలీసులు, కౌంటర్ ఇంటెలిజెన్స్ సిబ్బంది కలిసి సోదాలు నిర్వహించారు. ఉగ్రవాద నేరాలకు సంబంధించిన డిజిటల్ పరికరాలతోపాటు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

ఇప్పటికే అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా సిరియన్ వలసదారులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. కాగా వేల మంది సిరియన్ పౌరులు తాత్కాలిక రక్షణ హోదా కింద అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ వ్యాఖ్యానించారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# చిక్కడు..దొరకడు.. శ్రీనివాసుడు

**తిరుపతి :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జనసేన పోటీ చేసి గెలిచిన ఏకైక అసెంబ్లీ సీటు తిరుపతి. ఆరణి శ్రీనివాసులు ఇక్కడి నుంచి ఎమ్మెల్యే అయ్యారు. ఉమ్మడి జిల్లాలో పోటీ చేసింది ఒకే సీటు అయినా?ఎన్నికల టైంలో? ఆ గెలుపు సౌండ్ మాత్రం రాయలసీమ మొత్తంలో ప్రతిధ్వనించింది. చివరి నిమిషంలో సీటు దక్కినా? 60వేలకు పైగా భారీ మెజారిటీతో ఆరణి విజయం సొంతం చేసుకోవడం గురించి అప్పట్లో బాగా మాట్లాడుకున్నారు. ఎన్నికలకు ముందు వరకు వైసీపీ ఎమ్మెల్యే గా ఉన్న శ్రీనివాస్‌కు సీటు ఇవ్వడాన్ని తిరుపతి టిడిపి, జనసేన నేతలు తీవ్రంగా వ్యతిరేకించినా.. పవన్ కళ్యాణ్ మాత్రం ఆయనవైపే మొగ్గారు. సరే? పెద్దోళ్ళు నిర్ణయం తీసుకున్నారు, ఇక చేసేదేముందనుకుంటూ? అంతా కలిసి పని చేయడంతో భారీ మెజార్టీ సాధ్యమైందన్నది స్థానికంగా ఉన్న అభిప్రాయం. ఇక గెలిచాక? చాలామంది ఎమ్మెల్యేల్లాగే? ఆరణి కుటుంబ సభ్యులు కూడా సీన్‌లోకి ఎంటరైపోయారు. ఆగడాలు శృతిమించుతున్నాయన్న ఫిర్యాదులు వెల్లువెత్తడంతో?. డైరెక్ట్‌గా పవన్‌కళ్యాణ్ జోక్యం చేసుకుని ఎమ్మెల్యేకి క్లాస్ పీకినట్టు చెప్పుకున్నారు. అది నిజమేనా అన్నట్టు కొన్నాళ్ళుగా?. ఆరోపణల పరంపర తగ్గిపోయింది. ఆరణి కూడా తిరుపతి నగర అభివృద్ధి మీదే దృష్టి పెట్టారన్న మాటలు వినిపిస్తున్నాయి. అంతవరకు బాగానే ఉందని అనుకుంటున్నా?. ఈ మధ్యకాలంలో మాత్రం ఆయన వ్యవహారం గురించి కూటమి నేతల్లో కొత్త చర్చ జరుగుతోందట. ఎమ్మెల్యే కేవలం శంకుస్థాపనలు, సమస్యల పరిష్కారం అంటూ తిరుగుతున్నారు తప్ప? రాజకీయంగా ఏ మాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని, అది వైసీపీకి అలుసుగా మారుతోందని మాట్లాడుకుంటున్నట్టు తెలిసిందఎమ్మెల్యేకి ఇప్పటికీ సొంత పార్టీలోని కొందరితో పాటు? టీడీపీ నాయకులతో కూడా గ్యాప్ ఉన్నట్టు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అయినాసరే? ఆ గ్యాప్‌ని తగ్గించుకునేందుకు ఆరణి వైపు నుంచి చొరవలేదని కూటమి నాయకులు అసహనంగా ఉన్నారట. పైగా? నియోజకవర్గంలో మారుతున్న తాజా రాజకీయ పరిస్థితుల్లో ఆయన మౌనం ఎందుకంటూ కూటమి కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నట్టు తెలుస్తోంది. ఓవైపు తిరుపతి వైసీపీ లీడర్స్ చెలరేగుతున్నా? ఇక్కడ ఆరణి శ్రీనివాస్ వైపు నుంచి మాత్రం నో రియాక్షన్ అంటూ స్థానిక నాయకులు కొందరు జనసేన అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ముఖ్యంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను, టీడీపీని టార్గెట్ చేసుకుంటూ




టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న విమర్శలకు ఆశించిన స్థాయిలో కాదు కదా? అసలు ఎదుర్కొనే కనీస ప్రయత్నం కూడా ఎమ్మెల్యే వైపు నుంచి జరగడం లేదని రగిలిపోతున్నారట జనసైనికులు. భూమన కరుణాకర్ రెడ్డి గోశాల సహా?. తిరుమల టార్గెట్‌గా పలు వివాదాలను తెరపై తెస్తూ? రోజుకో ప్రెస్ మీట్‌తో ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, మొత్తం ప్రభుత్వాన్నే ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుంటే? స్థానిక ఎమ్మెల్యేగా ఉంటూ? ఆరణి శ్రీనివాస్ ఎందుకు కౌంటర్ చేయలేకపోతున్నారని సోషల్ మీడియా వేదికగా ఓ రేంజ్ లో ఆడేసుకుంటున్నారట జనసేన కార్యకర్తలు. నగర అభివృద్ధి అంటూ ఎమ్మెల్యే తిరగడం వందకు వంద శాతం కరెక్టేగానీ?అదే సమయంలో ప్రత్యర్థులు ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేస్తుంటే? చూస్తూ ఊరుకోవడం కూడా కరెక్ట్‌కాదు కదా అన్న మాటలు వినిపిస్తున్నాయి కూటమి నాయకుల నుంచి. తాజాగా భూమన ఓ విగ్రహ వివాదాన్ని తెరపైకి తెచ్చి సనాతన ధర్మ యోధుడు పవన్ కళ్యాణ్ ఎక్కడ అంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు? అదే స్థాయిలో ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబును టార్గెట్ చేశారాయన. అది రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్..ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందనిఖండించాల్సిన ఎమ్మెల్యే.. ఆ బాధ్యత ఎందుకు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారట జనసైనికులు. స్థానిక టిడిపి నేతలు కొందరు భూమన తీరును ఖండించారు తప్ప ఎమ్మెల్యే మాత్రం? నాకేం తెలియదు అన్నట్టు ఉండటంపై జనసేన పెద్దలు కూడా అసహనంగా ఉన్నట్టు తెలుస్తోంది. రాయలసీమలో గెలిచిన ఏకైక బలిజ సామాజి వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఆరణి. ఆయన రికార్డ్ మెజార్టీతో గెలిచినప్పుడు వినిపించిన సౌండ్ ఇప్పుడేమైందంటూ? సెటైర్స్ వేస్తున్నారు కూటమి నాయకులు. తాను తిరుమలకు కూడా ఎమ్మెల్యేని అన్న సంగతిని ఆయన మర్చిపోయారా? లేక వైసీపీలో ఉన్నప్పటి పాత పరిచయాలు గుర్తుకువచ్చి ఇప్పుడు నోరు పెగలడం లేదా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు తిరుపతి జనసైనికులు. ఇదే సమయంలో మరో వాదనా వినిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పనీపాటా లేకుండా రోజుకొక ప్రెస్ మీట్ పెట్టి తిరుమల కొండ లక్ష్యంగా ఏదో ఒక అసత్య ప్రచారం చేస్తుంటారని, ఆయన చేసే టైంపాస్ పాలిటిక్స్‌కు ప్రతిరోజు నేను రియాక్ట్ అవ్వాల్సిన అవసరం లేదన్న అభిప్రాయంతో ఆరణి ఉన్నారంటూ వెనకేసుకొస్తున్నారు ఆయన సన్నిహితులు. కానీ? ప్రతిదానికీ రియాక్ట్ అవకున్నా? తీవ్ర స్థాయి ఆరోపణలు వచ్చి, పార్టీకి, ప్రభుత్వానికి పెద్ద డ్యామేజ్ జరుగుతున్నప్పుడు, మత పరంగా సున్నితమైన వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకోకుంటే? ఇక ఎమ్మెల్యే ఉండి కూడా ఏం లాభం అన్నది తిరుపతి కూటమి నేతల క్వశ్చన్.

## ఇక ప్రజాక్షేత్రంలోనే వైసీపీ...

# కుండబద్దలు కొట్టిన జగన్

**విజయవాడ :** ఏపీ రాజకీయాల్లో ఎట్టకేలకు ఫుల్ క్లారిటీ వచ్చింది. శాసనసభ సమావేశాలకు హాజరు విషయంలో జగన్మోహన్ రెడ్డి పూర్తి సంకేతాలు ఇచ్చేశారు. సభకు వచ్చేది లేదని తేల్చేశారు. ఇక ప్రజల మధ్య తేల్చుకుంటామని గట్టిగానే చెప్పారు. ప్రతిపక్ష హోదా ఇస్తే కానీ అసెంబ్లీకి రామని తేల్చి చెప్పిన జగన్.. అన్నంత పని చేశారు. తాను గైర్ హాజరు కావడమే కాకుండా.. వైసీపీ ఎమ్మెల్యేలు కూడా ఎవరు హాజరుకాకుండా కట్టడి చేయగలిగారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని విభేదించి కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరవుతారు అంటూ జరిగిన ప్రచారం చివరకు ఉత్తదేనని తేలిపోయింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండుసార్లు మాత్రమే సభకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో, గవర్నర్ ప్రసంగ సమయాల్లో మాత్రమే రెండుసార్లు సభకు వచ్చారు. అప్పటినుంచి గైర్హాజరవుతూ వచ్చారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తామని తేల్చి చెప్పారు. అయితే అది తాము ఇచ్చేది కాదని.. సభకు వస్తే తగిన సమయం కేటాయిస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పుకొచ్చారు. కానీ ఇవేవీ ఫలించలేదు. ఈరోజు ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలకు జగన్తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు రాలేదు.భారీ ఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలని వైసీపీ క్యాడర్ జగన్ పిలుపునిచ్చారు. పేదలకొరకు అవసరమైతే దీనిపై న్యాయపోరాటాలు చేస్తాం, వారికి అండగా నిలబడతాం. ధర్నాలు, నిరసనలు, ఆందోళనలకు సిద్దమవుతామన్నారు. ఈ మేరకు ట్విట్టర్ లో వైఎస్ జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది పేదలపై కత్తికట్టడానికా? వారి సొంతింటి కలలను నాశనం చేయడానికా? మీది పేదలకు ఏదైనా ఇచ్చే ప్రభుత్వం కాదని, వారికి అందుతున్నవాటిని తీసివేసే రద్దుల ప్రభుత్వం అని, మీరు పేదల వ్యతిరేకి అని మరోసారి నిరూపణ అయ్యింది. పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసిమరీ ఇచ్చిన ఇళ్లస్థలాలను రద్దు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? వాళ్లు ఇళ్లు కట్టుకునేలా అండగా నిలబడాల్సింది పోయి, మా హయాంలో ఇచ్చిన స్థలాలను లాక్కుంటారా? అక్కచెల్లెమ్మల ఉసురు పోసుకుంటారా? తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీ హయాంలో ఇళ్ల పట్టాలూ ఇవ్వక, ఇళ్లూ కట్టించక పేదలు ఎంతోమంది నిరాశ్రయులుగా మిగిలిపోయారని ఆరోపించారు. కాని మేము వారి సొంతింటి కలను నిజం చేసేలా "పేదలందరికీ ఇళ్లు" కార్యక్రమం కింద 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల పట్టాలను అక్కచెల్లెమ్మలకు ఇచ్చి, వారి పేరుమీదే రిజిస్ట్రేషన్ చేయించామని తెలిపారు. ఇందులో కొనుగోలుకే రూ.11,871 కోట్లు ఖర్చుచేశాం. మా ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాల విలువ మార్కెట్ రేట్లతో చూస్తే రూ.1.5లక్షల కోట్లపైమాటేనని చెప్పుకొచ్చారు. టిపట్టావిలువే ఒక్కోచోట రూ. 2.5 లక్షల నుంచి రూ.10లక్షలు - రూ.15లక్షల వరకూ ఉంది. ఇళ్లపట్టాలకోసం, ఇళ్లకోసం ధర్నాలు, ఆందోళనలు మా ఐదేళ్లకాలంలో



కనిపించకపోవడమే మా చిత్తశుద్ధికి నిదర్శనం. మా హయాంలో మేం 21.75 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని శాంక్షన్ చేయించి, మొదలుపెట్టడం ద్వారా ఏకంగా 17,005 కాలనీలు ఏర్పడ్డాయి. కోవిడ్‌లాంటి సంక్షోభాలను ఎదుర్కొంటూ అనతి కాలంలోనే ఇందులో 9 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేశాం. అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లను ప్రారంభించి చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించాం. చంద్రబాబుగారూ మీ జీవితంలో ఎప్పుడైనా ఇలా చేయగలిగారా? అలా చేయకపోగా ఇప్పుడు మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని ఎందుకు నిలిపేశారు? ఇది పేదల ఆశలను వమ్ము చేయడం కాదంటారా అని ప్రశ్నించారు. మా హయాంలో లబ్ధిదారులకు సిమెంటు, స్టీలు, వంటి నిర్మాణానికి అవసరమైన దాదాపు 12 రకాల సామాన్లు తక్కువ ధరకే అందించాం. ఈ రూపంలో ప్రతి లబ్ధిదారునికి రూ.40వేలు మేలు జరగడమే కాకుండా, దీంతోపాటు 20 టన్నుల ఇసుకను ఉచితంగా అందించి మరో రూ.15వేలు సహాయం చేశాం. మరో రూ.35వేలు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చి, ఆ వడ్డీ డబ్బును రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించడం ద్వారా ఇంటి నిర్మాణానికి అండగా నిలబడ్డాం. ఈ రకంగా ప్రతి ఇంటికీ కేంద్రం ఇచ్చే రూ.1.8లక్షలు కాక, మొత్తంగా రూ.2.7లక్షల లబ్ధి చేకూర్చడమే కాకుండా, మౌలిక సదుపాయాల కొరకు మరో రూ.1లక్ష కూడా ఖర్చు చేసుకుంటూ పోయామన్నారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కొరకు, మురికికూపాలుగా ఉండకూడదని, నీరు, కరెంటు, డ్రైనేజీ, ఇంకుడుగుంతలు, రోడ్లు తదితర సదుపాయాలకోసం దాదాపుగా రూ.3,555 కోట్లు మా హయాంలో ఖర్చుచేశాం. ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ద్వారా మొత్తంగా మేం చేసిన ఖర్చు దాదాపుగా రూ.35,300 కోట్లు. ఈ 16-17 నెలల కాలంలో మీరెంత ఖర్చుచేశారని ప్రశ్నించారు. మా హయాంలో "పేదలకు ఇళ్లు" కార్యక్రమం ముందుకు వెళ్లకూడదని మీరు చేయని పన్నాగంలేదు. మీ పార్టీ నాయకుల ద్వారా మీరు కోర్టులో కేసులు వేయించారు. అమరావతిలో 50వేల పేద అక్కచెల్లెమ్మలకు ఇళ్లపట్టాలు ఇస్తే, సామాజిక అసమతుల్యత వస్తుందని కోర్టుల్లో వాదించి స్టేలు తేవడమే కాకుండా, అధికారంలోకి రాగానే కర్కశంగా వ్యవహరించి ఇచ్చిన ఆ పట్టాలను రద్దుచేసి విజయవాడ, గుంటూరు నగరాల్లోని పేదలకు తీరని ద్రోహం చేశారు. మరి మీరు చేసింది ద్రోహం కాదా? పేద కుటుంబాలమీద మీరు కక్ష తీర్చుకోవడం లేదా? ఇది చాలదు అన్నట్టు, ఇక మిగిలిన పట్టాల్లో ఎక్కడైతే ఇంకా ఇళ్లు మీరు బాధ్యతగా శాంక్షన్ చేయించి, కట్టించాల్సింది పోయి, అక్కడ ఇంకా ఇళ్లు కట్టలేదు కాబట్టి, వాటిని, రిజిస్టర్ అయిన ఆ పట్టాలను, మీకు హక్కులేకపోయినా వెనక్కి తీసుకుని, మీ స్కాముల కొరకు, ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు కడతాం అంటూ ప్రకటనలు ఇవ్వడం మంచిది కాదన్నారు. ఈ 16-17 నెలల కాలంలో పేదలకు ఇళ్ల విషయంలో మీ పనితీరు చూస్తే సున్నా. మీరు అధికారంలోకి వస్తే మాకు మించి ఇస్తామన్నారు. కాని, ఇప్పటివరకూ ఒక్క ఎకరం గుర్తించలేదు, ఒక్క ఎకరం కొనలేదు. ఏ ఒక్కరికీ పట్టాకూడా ఇవ్వలేదు. ఎవ్వరికీ ఇల్లుకూడా ఇవ్వలేదు. పైగా ఇప్పుడు ఇచ్చినవాటిని లాక్కునే దిక్కుమాలిన పనులు చేస్తున్నారు. ఇంత చెత్తగా పరిపాలిస్తూ మరోవైపు పేదలకు ఇచ్చిన ఇళ్లపట్టాలను లాక్కుంటున్నారు. దీన్ని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. పేదలకొరకు అవసరమైతే దీనిపై న్యాయపోరాటాలు చేస్తాం, వారికి అండగా నిలబడతాం. ధర్నాలు, నిరసనలు, ఆందోళనలకు సిద్ధం కావాల్సిందిగా కేడర్‌కు కూడా పిలుపునిచ్చారు.

## చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక మాచర్ల ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. 'స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్ఛచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. పల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ 'ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రైతులకు ఇబ్బందులు రానీయం

-మొదటిపేజీ తరువాయి

ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

## ప్రజారోగ్యానికి ఏటా రూ. 25 వేల కోట్లు ఖర్చు

-మొదటిపేజీ తరువాయి

మొక్కలు పాటించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి పార్థసారధి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గతం కన్నా తగ్గాయి. వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. ప్రజలంతా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం అన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రం పాటిస్తే వ్యాధులు దరిచేరవన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బి. వినూత్న తహసీల్దార్ భద్రు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి

పర్యాటక పాలసీ 2024%-%29, ఏపీ పర్యాటకానికి పారిశ్రామిక హోదా, పర్యాటక రంగంలో పెట్టుబడుల అవకాశాలను ఏపీ బృందం వివరించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 55వేల గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. విభిన్న పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రాంతమని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతత్వంలో ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నామన్నారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకి భరోసా ఇచ్చే బాధ్యత తమది అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఏపీలో పర్యాటక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా హిల్టన్, తమరా లెజర్, ది పోస్ట్కార్డ్ హోటల్, రాడిసన్, సీషెల్ హోటల్స్ అండ్ రిసార్ట్స్, మారియట్ ఇంటర్నేషనల్, అట్మాస్ఫియర్ కోర్, స్టెర్లింగ్ హాస్పిటాలిటీ, క్లార్క్స్ ఎక్సోటికా, వైస్రాయ్, వండర్లా అమ్యూజ్మెంట్ పార్కులు, జీఆర్టీ హోటల్స్, పాపీ హోటల్స్, ప్రమోద్ గ్రూప్, రామాడా వంటి 40 మంది ప్రముఖ హోటల్ %-% హాస్పిటాలిటీ, రిసార్ట్స్, అమ్యూజ్మెంట్ పార్కుల ప్రతినిధులను ఆహ్వానించారు. అంతేగాక నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానించారు.

## రాజకీయాలకు దూరంగా వల్లభనేని

విజయవాడ

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ హైదరాబాద్ లోనే ఉంటున్నారు. రాజకీయాలపై పెద్దగా ఆసక్తి చూపడం లేదని చెబుతున్నారు. ఆయన జైలు నుంచి విడుదలయి దాదాపు రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకూ గన్నవరం నియోజకవర్గంలో పర్యటించకపోవడం వెనక కారణమదేనని అంటున్నారు. వల్లభనేని వంశీ కుటుంబ సభ్యులు కూడా రాజకీయాలు మానుకుని, వ్యాపారాలు చూసుకోవాలని సూచిస్తున్నట్లు తెలిసింది. రాజకీయాల వల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, దానికంటే వ్యాపారాలు చేసుకోవడమే బెటరన్న అభిప్రాయంలో వల్లభనేని వంశీ కుటుంబ సభ్యులు ఉన్నారు. దీంతో ఆయన కూడా పునరాలోచనలో పడినట్లు చెబుతున్నారు.వల్లభనేనేని వంశీ విజయవాడ జిల్లా జైలు నుంచి విడుదల అయి రెండు నెలలు పైనే అవుతుంది. అన్ని కేసుల్లో బెయిల్ రావడంతో జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. వల్లభనేని వంశీపై పదకొండు కేసులు నమోదు కావడంతో దాదాపు 137 రోజుల పాటు విజయవాడ జిల్లా జైలులోనే ఉన్నారు. కొన్ని కేసుల్లో ముందస్తు బెయిల్, మరికొన్నికేసుల్లో షరతులతో కూడిన బెయిల్ లభించింది. పోలీస్ స్టేషన్లలో సంతకాలు చేయాలన్న షరతులను ఆయన పాటిస్తున్నారు. అంతే తప్ప రాజకీయాల జోలికి మాత్రం గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పోవడం లేదు. అదే సమయంలో జైలు నుంచి వచ్చిన తర్వాత వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను కలసిన తర్వాత మళ్లీ కనిపించకుండా పోయారు. . కానీ గన్నవరం నియోజకవర్గానికి త్వరలో వల్లభనేనేని వంశీ వస్తారని నియోజకవర్గంలోని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ముఖ్య కార్యకర్తలతోవల్లభనేనేని వంశీ టచ్ లో ఉన్నారని, ఫోన్ లో మాట్లాడుతున్నారని, ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వస్తారని అంటున్నారు. జైల్లో ఉన్న సమయంలో ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధి రావడంతో ఆయన ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆరోగ్యం పడిన తర్వాత తిరిగి గన్నవరం నియోజకవర్గానికి వల్లభనేనేని వంశీ వస్తారని అంటున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఉన్న వల్లభనేనేని వంశీ ఆరోగ్య పరీక్షలు తరచూచేయించుకుంటున్నారని అంటున్నారు. మొత్తం మీద వంశీ రాజకీయాలను వదిలేస్తారన్న ప్రచారం మాత్రం సోషల్ మీడియాలో జోరుగా జరుగుతుంది. ఇందులో నిజమెంత? అన్నది తెలియాలంటే ఆయన మాత్రమే క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

## సంపాదకీయం

# ఏకపక్షానికి 'సుప్రీం' బ్రేక్!


వివాదాస్పదమైన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం– 2025లోని కొన్ని కీలక సెక్షన్లను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల వెలువరిం చిన మధ్యంతర తీర్పు ఏకపక్షంగా ముందుకెళుతున్న మోడీ సర్కారుకు గట్టి ముకుతాడు. ముస్లింల మేలు కోసమే ఈ చట్ట సవరణ చేపట్టామని గట్టిగా సమర్థించుకున్న ఎన్డీయే ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ గత ఏప్రిల్‌లో 72 పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు వాటిని విచారణకు స్వీకరించి, కేంద్రం నుంచి వివరణ కోరినప్పుడు– ఆ పిటిషన్లకు విచారణార్హతే లేదని మోడీ ప్రభుత్వం తన అఫిడవిట్‌లో పేర్కొంది. చట్టం అమలుపై ఎట్టి పరిస్థితుల్లోనూ స్టే ఇవ్వరాదని, అది శాసనాదికారాల్లో కోర్టులు అనవసర జోక్యం చేసుకోవటమే అవుతుందని దూకుడుగా వాదించింది. కానీ, సుప్రీం ధర్మాసనం వాటిని తోసిపుచ్చింది. రెండు వైపులా సుదీర్ఘమైన వాదనలు విన్నది. వక్ఫ్ అధికారాల్లో మితిమీరిన జోక్యం చేసుకోవటానికి వీలున్న కొన్ని కీలకమైన అంశాలపై స్టే విధించింది. ప్రతిపక్ష పార్టీలూ, వక్ఫ్ పరిరక్షణ సంస్థలూ ఈ మధ్యంతర తీర్పును స్వాగతించగా, చట్టం మొత్తాన్ని నిలిపివేయకపోవడం ప్రభుత్వ విజయమేనని బీజేపీ చెప్పుకొంది. అన్ని మతాల వలె ఇస్లాంలోనూ ధార్మిక అవసరాలకు ఉపయోగించటానికి ఆయా కాలాల్లో ప్రజలూ, పాలకులూ భూములను, ఇతర ఆస్తులను దానం (వక్ఫ్) ఇవ్వటం ఆనవాయితీగా ఉంది. ఈ విధంగా సమకూరిన ఆస్తులు ముస్లిం పెద్దలతో కూడిన వక్ఫ్ బోర్డు సంరక్షణలో ఉంటాయి. ఉద్దేశిత అవసరాలకు వాటిని వినియోగించే పూర్తి హక్కు, అధికారమూ ఆ బోర్డు కలిగి ఉంటుంది. లక్షలాది ఎకరాలు వక్ఫ్ బోర్డుల ఆధీనంలో ఉన్నాయని, ఇది చాలా అన్యాయమని బీజేపీ, దాని పరివార సంఘాలూ చాలా ఏండ్లుగా దుష్ప్రచారం చేస్తున్నాయి. అందుకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేపట్టి, కొన్ని అభ్యంతరకరమైన నిబంధనలను చేర్చింది. ఈ చట్ట సవరణలు ఏకపక్షంగానూ, వివక్షతోనూ ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర సంస్థలూ తీవ్రంగా వ్యతిరేకించాయి. 1923 నుంచి అమల్లో ఉన్న వక్ఫ్ బోర్డు చట్టాలను, నిబంధనలను పరిగణనలోకి తీసుకొని మధ్యంతర తీర్పు ఇస్తున్నట్టు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆస్తిని దానం చేసే వ్యక్తి కనీసం ఐదేండ్లు ఇస్లామ్‌ని పాటించి ఉండాలనే నిబంధన మీద సుప్రీం స్టే విధించింది. ఇస్లాం అవలంబనను ఏ విధంగా గుర్తిస్తారో విధి విధానాలు రూపొందించేదాకా దాని అమలు నిలిపేయాలని పేర్కొంది. వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతర సభ్యుల సంఖ్య కేంద్ర బోర్డుల్లో నాలుగు, రాష్ట్ర బోర్డుల్లో మూడు మించరాదని చెప్పి, ముస్లిం సభ్యులే మెజారిటీ ఉండాలని స్పష్టపరిచింది, బోర్డు ఛైర్మన్‌గా వీలైనంత మేర ముస్లింనే నియమిస్తే మంచిదని సూచించింది. వక్ఫ్ వివాదాల్లో సవరణ చట్టం జిల్లా కలెక్టరుకు దఖలు పర్చిన అధికారాలను ధర్మాసనం పూర్తిగా నిలిపివేసింది. ఏ కార్యనిర్వాహక అధికారీ తీర్పులు ఇవ్వజాలడని, అది అధికారాల విభజన చట్టానికి విరుద్ధమని నొక్కి వక్కాణించింది. తద్వారా, వక్ఫ్ భూముల వివాదాలు చాలాచోట్ల ప్రభుత్వంతోనే ముడిపడి ఉన్నందున, కలెక్టరుకు నిర్ణయాధికారాలు అప్పగిస్తే అది అన్యాయానికి తావిస్తుందన్న పిటిషనర్ల వాదనను బలం చేకూరింది. వక్ఫ్ భూములు లేదా ఇతర ఆస్తులు కొన్ని సందర్భాల్లో ఎలాంటి అధికార పత్రాలూ లేకుండానే బోర్డుకు దఖలు పడతాయి. అన్నింటినీ రిజిస్ట్రేషన్ పరిధిలోకి తీసుకురావాలన్న సవరణ చట్టం నిబంధనను ధర్మాసనం బలపర్చింది. వక్ఫ్ బై యూజ్ తొలగింపును సమర్థించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మాసిహ్ ల ధర్మాసనం వెలువరించిన ఈ 128 పేజీల మధ్యంతర తీర్పు.. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ధోరణిని, పక్షపాత వైఖరిని వేలెత్తి చూపిందనటంలో సందేహం లేదు. గత ఏప్రిల్ రెండో తేదీన వాదోపవాదాల మధ్య అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో బిల్లును ఆమోదించటం, వెంటనే రాష్ట్రపతి గెజిట్ విడుదల చేసి, అమల్లోకి తేవటం, చట్టంపై ఊరూరా ప్రచారం చేయాలని పిలుపునివ్వటం ద్వారా రాజకీయ ఎజెండాగా దానికి బీజేపీ ఎంతటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నదో అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర తీర్పు ప్రజాస్వామ్యవాదులకు, సెక్యులర్ శక్తులకు కొత్త బలాన్నిచ్చింది. తుది తీర్పు కూడా ఇదే స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆశిద్దాం.

# ప్రకృతిని ఆరాధించే అపురూప పండుగ 'బతుకమ్మ'



తెలంగాణ అంటే బతుకమ్మ (బతుకు = జీవితం, అమ్మ = స్త్రీ లేదా తల్లి). బతుకమ్మ అంటే తెలంగాణ. బతుకమ్మ అంటే తల్లి దేవత సజీవంగా వస్తుందని, జీవిత దాత అని అభివర్ణిస్తారు. స్త్రీత్వానికి పోషక దేవతగా గౌరీ దేవిని ఆరాధిస్తారు. మహిళాలోకా ఇష్ట దైవమైన 'గౌరి (పార్వతి) అమ్మ' వారిని ఆటపాటలతో కొలుచుకునే పూల పండుగగా బతుకమ్మకు పేరుంది. ఊరు, వాడ ఆడపడుచులు అందరూ ఎక్క చోట చేరి పూల బతుకమ్మలను మధ్యలో అమర్చి వాటి చుట్టు చేరి సాంప్రదాయ పద్ధతుల్లో పాటలు పాడుకుంటూ, నాట్యాలు చేస్తూ, బతుకమ్మ పండుగను వైభవోపేతంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయా లకు, ఆచార వ్యవహారాలకు ప్రతీక. ప్రకృతి అందాలను ఆరాధిస్తూ, పుడమి చల్లి విశిష్టతను కీర్తిస్తూ, ఆనందాల తోరణాలను కట్టి, పడుచులంతా ఒక్క చోట చేరి జరుపుకునే 9 రోజులు జరుపుకునే పండుగగా బతుకమ్మకు గుర్తింపు ఉన్నది. ప్రకృతి సిద్ధంగా తెలంగాణ ప్రాంతాల్లో లభించే అందమైన, రంగు రంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చుతారు. చెలకలు, చేనుల్లో మొలిచే సహజ పువ్వులైన తంగేడు, గునుగు, గుమ్మడి, కట్ల పూలు, సీత జడ పూలు లాంటివి సేకరించి బతుకమ్మలను పేర్చి మధ్యలో గుమ్మడి పూవ్వును, గౌరమ్మను అమర్చి కొలుచుకుంటారు. తంగేడు పువ్వు శక్తికి, గుమ్మడి పువ్వు మంగళకరమైన సౌందర్యానికి ప్రతీకలుగా తీసుకుంటారు. బతుకమ్మ అంటే బతకనిచ్చే చల్లని అమ్మ అని అర్థం చేసుకోవాలి. ప్రతి ఏట మహాలయా అమావాస్య (పెత్రామాస లేదా పితృ అమావాస్య) రోజున 21 సెప్టెంబర్ 'ఎంగిలి పూల బతుకమ్మ'తో మొదలై తొమ్మిదవ రోజు 30 సెప్టెంబర్ 2025న 'సద్దుల బతుకమ్మ'తో ముగుస్తుంది. బతుకమ్మపై అమర్చిన పసుపుతో చేసిన గౌరమ్మను మహిళలు తమ మంగళ సూత్రాలకు పెట్టుకొని దీర్ఘ సుమంగళిగా ఉండాలని అమ్మ వారిని కోరుకుంటారు. తీరొక్క పూలతో చేసిన పెద్ద పెద్ద బతుకమ్మలను సమీప చెరువు వద్దకు చేర్చి, వలయాకారంలో నిలబడి, నెమ్మదిగా లయబద్ధంగా కదులుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, కోలాటాలు ఆడుతూ, ఆటపాటలతో సంబరాలు చేసుకుంటారు. చివరకు సమీప చెరువుల్లో బతుకమ్మను నిమజ్జనం చేసి ప్రసాదాలు పంచి పెడతారు. ప్రతి రోజు ఒక నైవేద్యాన్ని తయారు చేసి దేవతకు సమర్పిస్తారు. 21 సెప్టెంబర్ 2025 రోజున 'ఎంగిలి పూల బతుకమ్మ'తో ప్రారంభమైన తొమ్మిది రోజుల పాటు 'అటుకుల బతుకమ్మ', 'ముద్దపప్పు బతుకమ్మ', 'నానే బియ్యం బతుకమ్మ', 'అట్ల బతుకమ్మ', 'అలిగిన బతుకమ్మ', 'వేపకాయల బతుకమ్మ', 'వెన్న ముద్దల బతుకమ్మ', 29/30 రోజున 'సద్దుల లేదా పెద్ద బతుకమ్మ' పండుగలను నిర్వహించుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రారంభ నేపథ్యం అతి పురాతనమైనది. ధర్మాంగుడు అనే రాజుకు వంద సంతానం కలిగిన పుట్టిన తర్వాత చని పోతుంటారు. దుఃఖంలో మునిగిన రాజు దంపతులకు లక్ష్మీ దేవి రూపంలో వందవ సంతానంగా ఆడ బిడ్డ జన్మిస్తుంది. ఆ చిన్నారి పలు అనారోగ్యాలను జయిస్తూ, మునుల నుంచి 'నవ్వు కలకాలం బతుకమ్మ' అంటూ దివించబడుతుంది. నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన పర్వదినాలుగా 'బతుకమ్మ' పండుగను జరుపుకుంటున్నారు. పూల రంగుల మేళవింపుతో ప్రతి ప్రాంతం బతుకమ్మ పూదోటగా గుబాళిస్తుంది. బతుకమ్మ పాటల్లో పల్లె అందాలు, ప్రకృతి పట్ల మమకారాలు, పంట చేల పట్ల ఆరాదణలు స్పష్టంగా కనిపిస్తాయి. బతుకమ్మ పాటల్లో పల్లెతనం, అమాయకత్వం, ఒక ప్రకృతి ఆరాధణ, ఒక కథ, ఒక సంస్కృతి, ఒక ఆశ, ఒక స్ఫూర్తి దాగి ఉంటాయి. బతుకమ్మ పండుగకు ముందు ఏడు రోజుల పాటు బొడ్డెమ్మ పండుగ జరుపుకుంటాం. పువ్వులు విరివిగా వికసించే కాలం, చెరువులు నిండు గర్భిణిలుగా కనిపించే కాలంలో వచ్చే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన గీతికగా, సంస్కృతిక ప్రతీకగా నిలుస్తున్నది. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్‌గా పూల బతుకమ్మ సదా నిలుస్తున్నది, అందరి ఆనంద ఆరోగ్యాలకు కారణం అవుతున్నది నేలతో నీటితో మానవులకు ఉన్న అనుబంధాన్ని బతుకమ్మ చాటుతున్నది.

# తెలంగాణ ఉద్యమ ఆదిగురువు కొండా లక్ష్మణ్



భారత స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ 1969 నాటి తొలి, ఇటీవలి మలి దశ ఉద్యమాలలో కీలక పాత్రలు వహించిన, జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ. ఏకకాలంలో నాలుగు భిన్నమైన, అంతర్గత సంబంధం కలిగి ఉన్న ప్రజాఉద్యమాలతో ఆయన జీవితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. అవి వరుసగా నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం, చేనేత సహకారోద్యమం, ప్రత్యేక తెలంగాణోద్యమం. వాస్తవానికి తెలంగాణ ఉద్యమానికి ఆయన ఆది గురువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర వితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా త్యజించిన త్యాగశీలి. తెలంగాణ వాసుల కష్టాలు తీరాలంటే, ప్రత్యేక రాష్ట్ర సాధన తప్ప వేరే మార్గం లేదని భావించి, అందుకు వివిధ మార్గాలలో నిరసన స్వరాలు వినిపించాడు. అలనాటి నిజాం సంస్థానంలో ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ జన్మించాడు. చిన్నతనాన తల్లిని కోల్పోగా, ప్రాథమిక విద్య ఆసిఫాబాద్‌లో, హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్య పూర్తి చేసి, 1948లో న్యాయ వాద వృత్తి చేపట్టాడు. ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించి, గెలిపించే వాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన , దేశంలోని అంతర్భాగమైన నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ, నిజాం నిత్య అకృత్యాలకు లోనైన దుస్థితిలో తెలంగాణ విమోచనోద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించాడు. 1947 డిసెంబర్ 4న నిజాం ప్రభువు పై బాంబులు విసిరిన నారాయణరావు పవార్ బృందంలో కొండా లక్ష్మణ్ కూడా నిందితుడే. కొంతకాలం అజ్ఞాతుడుగా ఉన్నాడు. నిజాం నిరంకుశ పాలన పై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి, తిరుగుబాటు బావుటా ఎగురవేసి, తొలుదొలుత వ్యూహ రచన చేసింది బాపూజీయే. 1952 లో తొలిసారి ఆసిఫాబాద్ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి, శాసనసభలో అడుగు పెట్టాడు. 1957లో చిన్న కొండూరు నుండి గెలుపొంది శాసనసన డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించాడు. 1962లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనా, ప్రత్యర్థి అక్రమాలతో గెలిచారని కేసు పెట్టి, విజయం సాధించాడు. 1967లో భువనగిరి నుండి గెలిచాడు. 1957–60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత సీఎం పదవికోసం పీవీ నరసింహారావుతో పోటీ పడ్డాడు. సీఎం పదవి దక్కనందుకు గవర్నర్‌గా నియమిస్తామని నాటి ప్రధాని ఇందిరాగాంధీ పిలిచి చెపితే, సున్నితంగా తిరస్కరించాడు. కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిత్వ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ఉంటూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ పక్షపాతిగా ఉద్యమ ఉధృతి కోసం రాజీనామా చేశాడు. 1969 మార్చి 27న తన రాజీనామాను ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేసిండు. దాన్ని ఆమోదిస్తున్నట్లు సీఎం ప్రకటించిండు. ఈ రాజీనామా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఒక చారిత్రక మలుపు తిప్పిందని చెప్పవచ్చు. 1972లో భువనగిరి నుండి విజయం కైవసం చేసుకున్నాడు. 1973 లో పాములపర్తి వేంకట నరసింహారావు తదనంతరం ముఖ్యమంత్రి అయ్యే అవకాశం గడప తొక్కిన, ఇందిరా గాంధీ ఒప్పుకున్నా, నాటి హెూం మంత్రి ఉమా శంకర్ దీక్షిత్ పట్టు వల్ల వెంగళరా వు కు ముఖ్య మంత్రి అయ్యే ఛాన్స్ దొరికింది. 1958లో హుస్సేన్ సాగర్ తీరాన భూమి కొనుక్కుని జలదృశ్యం నిర్మించు కోగా, 2002 లో చంద్రబాబు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయించగా , కోర్టు కెళ్ళి తనకు అనుకూల తీర్పు పొందాడు. చివరకు 97వ సంవత్సరంలో 2012 సెప్టెంబర్ 21న మరణించగా, జలదృశ్యంలోనే అంత్యక్రియలు జరిగాయి. 1952లో ముల్కీ ఉద్యమంతో తెలంగాణ కోసం పోరాటం ప్రారంభించి, ప్రత్యేక రాష్ట్రంకోసం తొలి రాజీనామా చేసి, 97 ఏళ్ల పండు ముదుసలి వయసులో, ఎముకలు కొరికిన చలిని లెక్క చేయక ఢిల్లీలో దీక్ష చేసి, గాంధీ మార్గంలో శాంతియుత పోరాటాన్ని ఎంచుకుని, బాపూజీ గా పిలువబడే కొండా లక్ష్మణ్, తన ఆస్తులను, జీవితాన్ని ధారబోసి, కొండంత గొప్ప వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శ నేతగా గుర్తింపు నొందాడు. 2000లో మలి దశ ఉద్యమం ప్రారంభించిన కేసీఆర్‌ను ప్రోత్సహించడమే కాదు సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను టీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చారు. ఇక్కడే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. నాటి నుంచి అశోక్ నగర్‌లోని అద్దె ఇంటిలోనే కొండా లక్ష్మణ్ బాపూజీ నివసించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస ఉన్నంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి, మూడు తరాల వారధి ఉన్న తెలంగాణ రాష్ట్ర అలుపెరుగని, అవిశ్రాంత పోరాట యోధుడు బాపూజీ తెలంగాణ ప్రజానీకానికి ప్రాతఃస్మరణీయుడు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు








**రాయచోటి, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. కుళ్లాయప్ప, గెస్ట్ ఆఫ్ హానర్‌గా ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ శ్రీ డి.జి. రామమూర్తి హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి శ్రీ కుళ్లాయప్ప మాట్లాడుతూ "ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులు తమ చదువును చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్లి, ఉన్నత లక్ష్యాలను సాధించాలి. కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. యువత డ్రగ్స్ బారిన పడకుండా, ర్యాగింగ్ సంస్కృతి నుండి దూరంగా ఉండి, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, జూనియర్స్ మరియు సీనియర్స్ మధ్య సోదరభావాన్ని కొనసాగించాలని" సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీ కె.పీ.వి. సుబ్బయ్య మాట్లాడుతూ "దేశ భవిష్యత్తు యువతరమే. ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి. వెనుకబడిన ప్రాంతమైన రాయచోటిలో ఈ సాంకేతిక విద్యాసంస్థను స్థాపించి పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాం. గత 24 ఏళ్లుగా ఈ సంస్థ విశ్వవిద్యాలయ పరిధిలో అద్భుతమైన ఫలితాలను సాధించింది. అనేక గోల్డ్ మెడల్స్, ప్రతిభా పురస్కారాలు పొందడం కళాశాల గర్వకారణం. మా విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్, బ్యాంకింగ్, సాఫ్ట్వేర్, అఖిల భారత మరియు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు" అని గర్వంగా తెలిపారు.మోటివేషనల్ స్పీకర్ శ్రీ డి.జి. రామమూర్తి మాట్లాడుతూ "ఈ విద్యాసంస్థ ఎల్లప్పుడూ విద్యా బోధనలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ, నాక్ గుర్తింపు మరియు అటానమస్ హోదా సొంతం చేసుకుంది. పరిశ్రమలతో విద్యార్థులకు వారధిగా నిలుస్తూ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఎంబీఏ విభాగాల విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతోంది" అని వివరించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ప్రతిభావంతులైన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను బహూకరించారు. అనంతరం విద్యార్థులు ఉల్లాసభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలతో వేదికను కళకళలాడించారు. కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించింది. అసిస్టెంట్ డైరెక్టర్ డా. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ "పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కల్పవృక్షంలా నిలుస్తున్న ఈ సంస్థను నెలకొల్పిన కె.పి.వి. సుబ్బయ్య గారికి అధ్యాపకులు, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపాల్ డా. వి. వెంకటరమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రణాళిక తో ముందుకు సాగితే అద్భుతాలు సాధించవచ్చు






**బద్వేల్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్)** యువత ప్రణాళిక తో ముందుకు సాగితే జీవితంలో ఎన్నో అద్భుతాలు సాధించవచ్చని హైదరాబాద్ రక్షణ ఐ.ఏ.ఎస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ యం.మమత అన్నారు.నేడు శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ (అటానమస్) కళాశాల,బద్వేల్ లో వ్యక్తిత్వ వికాసం పట్ల విద్యార్థులతో జరిగిన సమన్మయ సమావేశం లో ఆమె పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే క్రమం లో ఓపిక తో సిద్ధం కావాలని. కేవలం ఒక్కసారి ప్రయత్నించి విఫలం చెందితే ఇక ఉద్యోగాలు రావని వెనకడుగు వేసేవాళ్ళు చాలామంది ఉన్నారని, అలా చేయకుండా చివరి వరకు నమ్మకంతో ప్రయత్నిస్తూ ఉండాలని ఆమె తెలిపారు. విజయం సాధించిన ప్రతి ఒక్కరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలకు సంసిద్ధం కావాలని ఆమె విద్యార్థులకు సలహా ఇచ్చారు. సివిల్స్, గ్రూప్స్ కు సిద్ధమయ్యే విద్యార్థులు ఆరవ తరగతి నుంచి ఎన్. సి. ఇ. ఆర్. టి పాఠ్యాంశ పుస్తకాలని అనుసరించమని సలహా ఇచ్చారు. నాగభూషణం కళాశాల విద్యార్థులకు గ్రూప్స్ కోచింగ్ విషయంలో సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు. కష్టపడనిదే ఫలితం దక్కదని, విజయసాధనలో ఏన్నో బడిదుడుకులు ఉంటాయని ధైర్యం తో ముందుకు సాగితేనే వాటిని చేరుకోవచ్చని వ్యక్తిత్వ వికాస నిపుణులు ,శిక్షకులు డాక్టర్ కే.నరసింహారెడ్డి అన్నారు. జీవితంలో ముందుకు సాగాలంటే యువత వ్యక్తిత్వ వికాసం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. కొద్దిపాటి వైఫల్యానికే యువత జీవితం మీద ఆశలు కోల్పోయి బలవన్మరణానికి పాల్పడుతున్నారని, అలా చేయకుండా ఓపికతో, ఆశాభావంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సాక్షి పత్రిక ఎడ్యుకేషన్ డెస్క్ ఇంచార్జ్ కె.సురేష్, శ్రీ రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాల ఓబులేసు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ శ్యామల సోనీ ఆధ్వర్యంలో స్వస్ట నారీ - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం.



**పెనుగొండ ప్రజాజ్యోతి ప్రతినిధి :** పెనుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో శనివారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల సోనీ వేదవ్యాస శాస్త్రి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యం ప్రతి ఇంటికి మంచిదని మహిళల్లో ఉన్న అనారోగ్య సమస్యలు పరీక్షించుకుని ఆరోగ్యంపై అవగాహన తెచ్చుకోవాలని తెలియజేశారు. అలాగే మహిళలకు ఈ మధ్యకాలంలో వస్తున్న అనారోగ్యాలకి ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించుట జరుగుతుందని అన్నారు.ఇంటింటికి వెళ్లి ఏఎన్ఎం,ఆశ వర్కర్లు మహిళాలకు అవగాహన కలగజేయాలని ఆదేశించారు.ఏవైనా అనుకోని ఆరోగ్య సమస్యలు మహిళకు ఉన్నట్లు అయితే ప్రాథమిక దశలోనే గుర్తించి ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకొవచ్చునని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని ప్రతి మహిళా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస శాస్త్రి, వార్డు సభ్యులు,సిద్ధాంతం గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు,దొంగ రావు పాలెం గ్రామ సర్పంచ్ రామలింగేశ్వర రావు, చిన్నమల్లం సర్పంచ్ చిట్టూరి సుబ్రహ్మణ్యం,రామన్నపాలెం ఎంపీటీసీ కృష్ణ కాంత్, పెనుగొండ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ కౌరు. శ్రీనివాస్, తెలుగుదేశం నాయకులు వేంద్ర రాము,కూటమి నాయకులు,గ్రామ ప్రజలు,మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి ఒక లక్ష 116 లు విరాళం

**విజయవాడ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్** విజయవాడ సమీపంలో లోని తాడేపల్లి విజయవాడ క్లబ్ రోడ్ లోని రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ కు చెందిన గొట్టుముక్కల రామారావు వారి కుటుంబం పేరున దుర్గా మల్లేశ్వర దేవస్థానం ఆలయ అధికారులకు శుక్రవారం విరాళంగా రూ.1,00,116/- లను శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు అందజేసి అన్నారు. ఆలయ అధికారులు రామారావు నాగమంజుల మల్లీడి మధుబాబు నాగప్రియ దంపతులు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించి శేషవస్త్రం అమ్మవారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.



## పుట్టకముందే తీర్పు వద్దు ప్రతి ప్రాణం సమానమే

### గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### వైద్య అధికారిని డాక్టర్ అరుణ




**గుంతకల్లు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** పుట్టకముందే తీర్పు వద్దుబి ప్రతి ప్రాణం సమానమే అని, ఎవరైనా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని గుంతకల్ పట్టణ పిపి యూనిట్ వైద్య అధికారిని డాక్టర్ అరుణ తెలిపారు. శనివారం పట్టణములో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పై ప్రజలకు అవగాహన కలిగించేందుకు పట్టణములో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత లు మాట్లాడుతూ గర్భంలో నే ఆడపిల్లను చంపడం మానవత్వానికి మచ్చ అని అన్నారు.ఆడ మగ సమానమే అన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ నేరమే ఉన్నారు.భ్రూణ హత్య మానండి భవిష్యత్తు తరాలను కాపాడాలన్నారు.బాలికలే మన భవిష్యత్తు. లింగ నిర్ధారణ అనేది ఒక నేరం, ఆడపిల్లను రక్షిద్దాం,లింగ నిర్ధారణను ఆపండి, భవిష్యత్తును కాపాడాలన్నారు. సమాజంలో లింగ అసమతుల్యత పెరగడానికి కారణం అక్రమ లింగ నిర్ధారణ పరీక్షలే అని, ఈ పరిస్థితిని నివారించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ వేణుగోపాల్ ,సూపర్వైజర్ గ్రేస్ పద్మలత, ఏఎన్ఎం , వార్డ్ హెల్త్ కార్యదర్శులు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవ్‌టీజింగ్‌పై కఠిన చర్యలు తప్పవు బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాలు





**బాపట్ల సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హెడ్‌క్వార్టర్స్ శక్తి టీమ్ ఎస్సై అనిత బృందంతో కలిసి బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ పరిసరాలు, పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శక్తి బృందం సభ్యులు విద్యార్థులకు, ప్రయాణికులకు ఈవ్‌టీజింగ్, వేధింపులు వంటి సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే 100 నంబర్ లేదా డయల్ 112 కి సమాచారం అందించాలని సూచించారు. అలాగే శక్తి యాప్ వాడుకపై కూడా వివరించారు.మహిళల భద్రత, గౌరవం కోసం ఎవరైనా ఈవ్‌టీజింగ్ లేదా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని శక్తి బృందం హెచ్చరించింది. విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసులు అందించే సేవలను ధైర్యంగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి బృందం సభ్యులు వేణు, ముని బాబు, జానకి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వ అక్రమాలను, అరాచకాలను ఎండగడుతూ ఆధారాలతో సహా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయుచున్న మాజీ చైర్మన్ ,



**సెప్టెంబర్ 20 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీ వీరి చలపతి రావు గారిపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న నేపథ్యంలో వారిని కలిసి సంఘీభావం ప్రకటించిన కోవూరు మండల పార్టీ అధ్యక్షులు శ్రీ అత్తిపల్లి అనూప్ రెడ్డి గారు, జడ్పిటిసి సభ్యురాలు శ్రీమతి కవర గిరి శ్రీలత గారు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి శ్రీ మందారవి గారు, మండల రైతు విభాగం అధ్యక్షులు శ్రీ కలికి శ్రీదర్ రెడ్డి గారు, లీగల్ సెల్ అధ్యక్షులు శ్రీ చెంచు రెడ్డి గారు, మండల యువజన భాగం అధ్యక్షులు శ్రీ మల్లవరపు చిరంజీవి గారు, పార్టీ నాయకులు, ఆదినారాయణ రెడ్డి గారు,మోషే గారు, జనార్ధన్ గారు, వెంకట రమణా రెడ్డి గారు, శ్రీను రెడ్డి గారు, శివ కుమార్ రెడ్డి గారు,సందీప్ గారు, కిషోర్ రెడ్డి గారు,హరి గారు, వార్డు సభ్యులుశ్రీనివాసులు గారు, చక్రి గారు, బుడంగుంట శ్రీనివాసులు గారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభ యాన్ క్యాంపులు డాక్టర్.హారిక గుప్తా



**తాళ్లపూడి, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడిపూడి గ్రామం లో స్వస్థ నారీ స్వశక్త్ పరివార్ కార్యక్రమం లో భాగం గా మెడికల్ క్యాంపును వైద్యా ధికారిణి హారిక గుప్తా పర్యవేక్ష ణ లో నిర్వహించారు. ఈ సం దర్భంగా 5 మంది గర్భిణీ స్త్రీల కు ప్రత్యేక వైద్యసేవలు, అలాగే 35 మంది చిన్న వ్యాధులతో బాధపడుతున్న రోగులకు చికి త్సలు అందించామన్నారు. మొత్తంగా ఈ క్యాంప్ లో 123 మందికి వైద్య సేవలు అందించ బడినట్లు డాక్టర్ హారిక తెలిపా రు.ఈ శిబిరాన్ని సొసైటీ అధ్య క్షులు నామా.వెంకట సుబ్బా రావు(కొండబాబు)సందర్శించి.ప్రజల్లో ఆరోగ్యంపై మరింత అ వగాహన కల్పించడానికి అం దరూ సమన్వయం తో పని చేయాలని సూచించారు. అదే విధంగా,టీబీ కేసులకు ఫుడ్ బాస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనా యకులు సిద్ధన. రాధా కృష్ణ, నామా.రంగనాయకులు,తిరుమల శెట్టి.కృష్ణ,సిహెచ్ఓ వెంక టేశ్వరరావు,హెచ్ఎస్. రాయ్, హెచ్. వి .ఆషాబేగం, ఏఎన్ ఎంలు, మరియు ఎంఎల్ హెచ్ పిలు పాల్గొన్నారు

# ప్రతి పౌరుడు సొంత బాధ్యతగా స్వీకరించినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి

**గుంతకల్లు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ప్రతి పౌరుడు సొంత బాధ్యతగా స్వీకరించినప్పుడే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర సాధ్యమవుతుందని గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు శనివారం గుంతకల్లు పట్టణంలోని కూరగాయల మార్కెట్ నందు స్వర్ణ ఆంధ్రు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛతహి సేవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పరిశ్రమ పరిశుభ్రతపై కార్యక్రమాలు ప్రారంభిం చారు. అందులో భాగంగానే గుంతకల్లు పట్టణంలో కూరగాయల మార్కెట్ చాలా ప్రాచీనమైనది. పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత.మార్కెట్లో షాపులు నిర్వహిస్తున్న,కూరగాయలు అమ్మకాలు జరుపుతున్న ప్రతి ఒక్కరూ తమతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని షాపు లో విలువడే వ్యక్తపదార్థాలను ఒక చోట నిల్వ చేసుకుని సాయంత్రం మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన డంపింగ్ తొట్టెలలో వేసి పోవాలి అలాంటప్పుడు మాత్రమే కూరగాయల మార్కెట్ పరిశుభ్రంగా ఉంటుంది.మునిసిపల్ అధికారులు కూడా మెయిన్ రోడ్లలో ఒకటే చూడకుండా ప్రతిరోజు ఇరుకు సందులలో ను మార్కెట్ ప్రదేశాలలోనూ లోపలి వరకు వెళ్లి పరిశుభ్రంగా ఉండేలా సమస్యలను పరిష్కరించాలి.పరిసరాల పరిశుభ్రత రాష్ట్ర ప్రగతికి ప్రతిబింబం అభివృద్ధికి సూచిక కాబట్టి దేశ రాష్ట్ర పౌరులు దీనిని బాధ్యతగా స్వీకరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, చైర్పర్సన్ భవాని, టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, 20 వార్డ్ కౌన్సిలర్ పవన్ కుమార్ గౌడ్,డాక్టర్ పత్తి హిమబిందు, అంజలీదేవి, కౌన్సిలర్ వై సుధాకర్, తలారి ముస్తానప్ప, ఆమ్లెట్ వస్తాను యాదవ్, ఆటో ఖాజా, గుజిరి ఖాజా, కౌన్సిలర్ కృపాకర్, గుర్రం సూర్యనారాయణ, సూర్య పోగుల మల్లేష్, మాత్రు నాయక్, సప్లయర్ హనుమంతు మరియు కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించిన

డి ఏ ఓ శివనారాయణ

**రామాపురం, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** మండలంలో కొండవాండ్లపల్లి దగ్గర పప్పు దినుసుల మోడల్ ని గౌరవ జి డి ఏ శివ నారాయణ సందర్శించి ఇలాంటి మోడల్స్ ప్రతి ఒక్క రైతు కూడా వేసుకుంటే చాలా లాభదాయకమని అలాగే ఖర్చులు తగ్గి ఆదాయం వస్తుందని తక్కువ వర్షపాతమైన పంటలు వస్తాయని తెలియజేశారు. ఈ మోడల్ లో కందితోపాటు అనుములు అలసందులు ఉద్దులు, పెసర్లు ఆముదం గోరుచిక్కుడు తోపాటు బార్డర్ క్రాప్ వేయడం జరిగిందని ఇలా వేసుకుంటే ఒక పంట పోయిన ఇంకొక పంటలో ఆదాయం వస్తుందనితెలిపారు. ఎం ఏ ఓ నాగమణి మాట్లాడుతూ ఇలాంటి మోడల్స్ ఆదర్శంగా ఉండాలని తక్కువ ఖర్చుతో పండించుకోవచ్చు అని తెలిపారు. రామాపురం మండలం ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ఇది మోడల్ ప్లాట్ గా ఆరు రకాల పప్పు దినుసుల మోడల్ వేయడం జరిగిందని బార్డర్ కాప్స్ ఎర్ర పంటలు వేశామని ఇలా ప్రతి రైతుల కూడా వేసుకోవాలని తెలిపారు.. మామిడి తోట ఉన్న ప్రతి రైతు కూడా నవధాన్యాలు సాగు చేయాలని అలా చేస్తే మామిడిలో దిగుబడి పెరగడమే కాకుండా పొలంలో సూక్ష్మజీవులు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు వెంకట్రాంరెడ్డి, సుధాకర్, చిట్లూరు క్యాడర్, వి ఏ ఏ పాల్గొనడం జరిగింది.




# శ్రీ బంగారమ్మ దేవాలయానికి 50వేల విరాళం అందించిన గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని బెంచ్ కొట్టాల కాలనీ, 33 వ వార్డు శుభోదయం కార్యక్రమంలో పర్యటించినప్పుడు కాలనీ వాసులు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ బంగారమ్మ దేవాలయానికి సహాయం అడగగా నాడు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి శుక్రవారం శ్రీ బంగారమ్మ దేవాలయం కమిటీ సభ్యులకు 50వేల రూపాయలు విరాళం అందించారు.విరాళం ఇచ్చిన గుమ్మనూరు నారాయణ స్వామికి కాలనీ వాసులు గుడి నిర్వాహకులు హారతి ఇచ్చి పూలమాలలతో సత్కరించి, తమ సంతోషాన్ని వ్యక్తపరిచా రు.ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ వార్డు ప్రజలు అందరూ ఏకధాటిగా ఒకే మాట మీద అందరూ కలిసిమెలిసి ఉండాలని, మరింత మంది దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి సహకరిస్తారని తెలియజేశారు.ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మా కుటుంబ సభ్యులందరికీ దైవభక్తి ఎక్కువఅని పుణ్యకార్యాలకి ముందు ఉంటామని తెలిపారు. గుమ్మనూరు నారాయణ స్వామి ని ఆదర్శంగా తీసుకొని నాయకులు కాలనీ సభ్యులు ముందుకు వచ్చి విరాళాలు అందించారు.కోళ్ల ఫారం కృష్ణ 20 వేల రూపాయలు మరియు 250 కేజీ బియ్యం అందిస్తామన్నారు .కేఎల్ శీనా దసరా పండగ రోజు 20వేల రూపాయలు విరాళాన్ని ఇస్తానని ప్రకటించారు. రామరాజు యాదవ్ మూడు గోపురం కలిశాలు ఇస్తామని ముందుకు వచ్చారు.తలారి మస్తానప్ప గుడి ప్రారంభోత్స వం రోజు 100 కేజీ ల బియ్యం విరాళం ఇస్తానని ముందుకు వచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్, కౌన్సిలర్ విద్యారాణి,వార్డు ఇన్చార్జు కేఎల్ శీను, నగర్ డోన్ వీరేష్, బుజ్జి,చిప్పగిరి ప్రతాప్ మరియు కాలనీ ప్రజలు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## భారత ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

**తాళ్లపూడి ,సెప్టెంబర్20,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో బిజెపి నాయకుల ఆధ్వ ర్యంలో సామాన్య ప్రజలకు భారం కాకుండా ఉండాలని ఉద్దేశంతో కొన్ని వస్తువులపై జీఎస్టీని తొలగిం చిన సందర్భం గా ప్రధాని చిత్రపటా నికి పాలా భిషేకం చేశారు. అనంత రం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినం సందర్భంగా సేవాపక్షోత్సవాలలో భాగంగా గ్రామంలో నిర్వహిం చిన స్వస్థనారి-స్వశక్త్ మెడికల్ క్యాం పు ను బిజెపి శ్రేణులు సందర్శిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు. ఇందు గుల. రామకృష్ణ, ఉపాధ్యక్షులు తిరుమలశెట్టి కృష్ణ, వెలుగుబంటి. బా లకృష్ణ, గోకవరపు. జితేంద్ర ర వి, మల్లిపూడి .రాజేష్, నామా. రంగ నాయకులు,బత్తులవిష్ణు, షేక్. మె హర్ష ,బట్టు. రమేష్, కొండపాటి. వెం కటసత్యనారాయణ, జొన్నకుటి. ర వితేజ అచ్యుత రాముడు, ప్రగడ. స త్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు



## పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జి కి పుత్ర వియోగం.

**డాక్టర్ బాబ్జి కుమారుడు డాక్టర్ అంజన్ కన్నుమూత.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 20.** పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే, డాక్టర్ త్సవటపల్లి సత్యనారాయణ మూర్తి ( డాక్టర్ బాబ్జి)కి పుత్రవియోగం కలిగింది. డాక్టర్ బాబ్జి ఏకైక కుమారుడు డాక్టర్ అంజన్ (53)శనివారం గుండెపోటుకు గురయి పాలకొల్లులోని ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ కన్ను మూసారు. అంజన్ కి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అమెరికా లో ఉంటున్న అంజన్ కుమారుడు సోమవారం కు పాలకొల్లు చేరుకుంటారని అయన వచ్చిన తరువాత అంజన్ అంత్యక్రియలు జరుగుతాయని వారి కుటుంబ సన్నిహితులు తెలిపారు. డాక్టర్ అంజన్ మృతి వార్త తెలియగానే పట్టణ ప్రముఖులు, పాలకొల్లు, భీమవరం, నరసాపురం పట్టణాలకు చెందిన పలువురు ప్రముఖ డాక్టర్లు, బాబ్జి అభిమానులు బాబ్జినివాసానికి చేరుకొని అంజన్ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు డాక్టర్ ముచ్చర్ల సంజయ్, డాక్టర్ వర్మ తదితరులు అంజన్ కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** పామిడి మండలంలోని సొరకాయలపేట గ్రామంలో మూడవ శనివారం సందర్భంగా స్వర్ణఆంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రత లోభాగంగా అధికారులు టిడిపి నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ పరిశుభ్రత పాటించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేఖ, టెక్నికల్ చంద్ర,సిసి సుబ్బరాయుడు, అసిస్టెంట్ఇంజనీరు ఓబిరెడ్డి, వెల్ఫేర్ రాము, డిజిటల్ అసిస్టెంట్ మహేంద్ర,మరియు గ్రామం యొక్కటిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రామయ్య,అబ్దుల్ ఖాదర్,డీలర్ వీరారెడ్డి,శంకర్, సాదం రామాంజనేయులు,దొడ్లో రామంజి,వడ్డే నాగన్న, సుబ్రహ్మణ్యం,సుబ్బమ్మ,మరియు సచివాలయ సిబ్బంది, డాక్రా మహిళలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- పిల్లలవలసలో యూరియా పంపిణీ కార్యక్రమం
- గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్ బి పోలినాయుడు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ బుడుమూరు పోలినాయుడు అన్నారు. పొందూరు మండలం పిల్లల వలస గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటితో పాటు జిల్లా పరిషత్ పాఠశాలలో బోర్ మరమ్మత్తు కు గురి కావడంతో మరమ్మత్తు చేయించారు. అనంతరం స్వర్ణ ఆంధ్రా,స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించి ,మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు .పశువులకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత ప్రభుత్వమని రైతుల పంటసాగుకు సరిపడా యూరియా ప్రభుత్వం అందిస్తున్నారు. ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం యూరియా కొరత అని తప్పుడు ప్రచారాలు చేసి రైతులను ఆందోళనకు గురి చేయడం మానుకోవాలన్నారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది,రైతులు పాల్గొన్నారు

## స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలి

- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** దేశంలోనే రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో శనివారం నాడు స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు . ర్యాలీగా బయలుదేరి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీకాకుళం జిల్లాలోనే పొందూరు మండలాన్ని పరిశుభ్రతలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం వహించాలన్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పశువర్ధన శాఖ ఎ.డి రఘునాథ్ ,అడల్ట్ ఎడ్యుకేషన్ డి.డి సోమేష్ ,సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి నాయకులు, ఎంపీటీసీ అనకాపల్లి వాణి , ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం ,పంచాయతీ ఈ. ఓ కింతలి మోహన్ బాబు ,సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు ,ఏపి. ఓ పైల శ్రీనివాస రావు,ఏ. ఓ మధుసూదన రావు, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది , సచివాలయం సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సుమారు 5 లక్షల మంది పాల్గొంటున్నట్టు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు.



**సెప్టెంబర్ 20 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** శనివారం బీవినగర్ లోని పార్క్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుండి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం విజయవంతంగా నెల్లూరులో నిర్వహిస్తున్నామన్నారు. ఈవారం ప్రత్యేకంగా గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మండలాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో ఈరోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నవంబర్ మాసంలో వర్షాలు రానున్న నేపథ్యంలో ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నగర పరిధిలో ఇంటింటి నుండి చెత్తను సేకరించడం జరుగుతున్నదని అయితే ప్రజలు తమ వంతులో భాగంగా తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి అందించాలన్నారు. తద్వారా తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియ సులభతరమవుతుందని ఆశ భావాన్నివ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఐఓ ఆధ్వర్యంలో స్థానిక డీకే డబ్ల్యు కాలేజీలో మొక్కలు నాటారు. మొక్కలు నాటిన అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

## ఏపీ పర్యాటక,అతిథ్య రంగంలో పెట్టుబడులకి ఇదే మా ఆహ్వానం

:- మంత్రి కందుల దుర్గేష్

బెంగుళూరులోని సెప్టెంబర్ 18-20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హెూటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా 55వ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, ఐఏఎస్

రాష్ట్ర పర్యాటక ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించిన మంత్రి దుర్గేష్

పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రండి.. భరోసా కల్పించే బాధ్యత మాది అని ఇన్వెస్టర్లకు హామీ ఇచ్చిన మంత్రి దుర్గేష్

హెూటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని వెల్లడి

నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని రావాలని ఆహ్వానం




**అమరావతి/ విజయవాడ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక, ఆతిథ్య రంగాలకు స్వర్గధామం అని, ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, హెూటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు స్పష్టం చేశారు. బెంగుళూరులోని హెూటల్ కాన్రాడ్ లో సెప్టెంబర్ 18-20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హెూటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా 55వ వార్షికోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, ఐఏఎస్, నోడల్ ఆఫీసర్(పెట్టుబడులు) సత్యప్రభలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుస్థిర పర్యాటక అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు, నూతన పర్యాటక పాలసీ 2024-29, ఏపీ పర్యాటకానికి పారిశ్రామిక హెూదా, పర్యాటక రంగంలో పెట్టుబడుల అవకాశాలను ఏపీ బృందం వివరించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 55వేల గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. విభిన్న పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రాంతమని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకి భరోసా ఇచ్చే బాధ్యత తమది అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఏపీలో పర్యాటక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా హిల్టన్, తమరా లెజర్, ది పోస్టార్డ్ హెూటల్, రాడిసన్, సీషెల్ హెూటల్స్ అండ్ రిసార్ట్స్, మారియట్ ఇంటర్నేషనల్, అట్మాస్పియర్ కోర్, స్టెర్లింగ్ హాస్పిటాలిటీ, క్లార్క్స్ ఎక్సోటికా, వైస్రాయ్, వండర్లా అమ్యూజ్మెంట్ పార్కులు, జీఆర్టీ హెూటల్స్, పాపీ హెూటల్స్, ప్రమోద్ గ్రూప్ మరియు రామాడా వంటి 40 మంది ప్రముఖ హెూటల్ హాస్పిటాలిటీ, రిసార్టు, అమ్యూజ్మెంట్ పార్కుల ప్రతినిధులను ఆహ్వానించారు. అంతేగాక నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సీఎక్స్వో లను రావాలని ఆహ్వానించారు.

## ఆనాడు-ఈనాడు లారీ యజమానులకు సంపూర్ణ మద్దతు ఇచ్చేది జనసేన పార్టీయే





స్థానిక ప్రజల కడుపు కొడుతున్న బూడిద టెండర్లను వెంటనే రద్దు చేయాలి!

పొల్యూషన్ వల్ల ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలకు న్యాయం చేయాలి!

స్థానికత ముద్దు... బూడిద టెండర్లు వద్దు!

మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ)

**జి.కొండూరు:(సెప్టెంబర్ 20,ప్రజా జ్యోతి రిపోర్టర్** బి.నాగేశ్వరరావు):మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం వీటిపిఎస్ గేటు వద్ద శనివారం మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ),లారీ యజమానులతో...యూనియన్ నాయకులతో ...జనసేన పార్టీ కార్యకర్తలతో కలిసి... బూడిద సమస్య గురించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బూడిద టెండర్లు వెంటనే రద్దు చేయాలని,కాలుష్యం వలన ఇబ్బంది పడుతున్న ప్రజలను కాపాడాలని, స్థానికత ముద్దు... బూడిద కాంట్రాక్టు వద్దు అంటూ బూడిదను ఉచితంగా పంపిణీ చేయాలని పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కడ రామ్మోహన్ రావు (గాంధీ)మాట్లాడుతూ, లారీ యజమానుల కోసం...ప్రజల సమస్యల కోసం...ఆనాడు-ఈనాడు లారీ యజమానులకు సంపూర్ణ మద్దతు పలికింది జనసేన పార్టీ ఒక్కటే అన్నారు. మేము అధికారంలో ఉన్న లేకపోయినా,లారీ యజమానుల సమస్యల కోసం... కార్మికుల సమస్యల కోసం... ప్రజా సమస్యల కోసం.. జనసేన పార్టీ నిరంతర కృషి చేస్తుందన్నారు. ఈనాడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పార్టీలకు అతీతంగా, ప్రజా సమస్యల పరిష్కారం కోస, లారీ యజమానుల బూడిద సమస్యల పరిష్కారం కోసం... ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ, లారీ యజమానుల సమస్యల కోసం జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. ఈమధ్య నూతనంగా బూడిద టెండర్ల ప్రక్రియ జరిగిందని, టెండర్లను రద్దు చేయాలని,లాయర్లు ద్వారా కోర్టుకి కూడా... జనసేన పార్టీ తెలియచేయడం జరిగిందన్నారు. ఉచితంగా బూడిదను లారీలకు ఇవ్వాలని, జనసేన పార్టీ కోరుతుందన్నారు. ఆనాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ..... అధికారంలో ఉన్నప్పుడు లారీ యజమానుల సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ కృషి చేసిందని,అలాగే నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా,లారీ యజమానుల కోసం పనిచేసేది,జనసేన పార్టీ అన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి జనసేన పార్టీ లారీ యజమాల కోసం కృషి చేస్తుందన్నారు. ఉచితంగా ఇవ్వవలసిన బూడిదను విటిపిఎస్ యాజమాన్యం వ్యాపార పరంగా మార్చి బూడిదను వ్యాపారం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా వీటిపిఎస్ యాజమాన్యం...లారీ యజమానులకు ఉచితంగా బూడిదను పంపిణీ చేయాలని, టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలని,జనసేన పార్టీ కోరుతున్నట్టు అక్కల రామ్మోహన్ రావు(గాంధీ)తెలియజేశారు. అలాగే ఈ సమస్య గురించి కూటమి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు లారీ యజమానులు, కార్మికులు, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు



**బాపట్ల సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీగా తాజాగా బాధ్యతలు స్వీకరించిన బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్ ని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇద్దరు అధికారులు జిల్లాలోని శాంతి భద్రతా పరిస్థితులు, అభివృద్ధి సంబంధిత అంశాలపై చర్చించారు.

## మల్కాం గ్రామంలో స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం మల్కాం గ్రామంలో స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ జాడ శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడివలస పి. హెచ్ .సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె నవీన్ మహిళలకు పలు రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి తగిన వైద్య సూచనలను ,సలహాలు అందజేశారు. ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ,ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 57 మంది హాజరై ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా గర్భిణీలకు ,బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. పౌష్టికాహారం తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడివలస పి. హెచ్ సి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిడిఓ వాసుదేవరావు కు శుభాకాంక్షలు వెల్లువ

– శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన మండల నేతలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** ఇటీవల పొందూరు మండల నూతన ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ వాసుదేవ రావు ను పొందూరు మండల నేతలు శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,జిల్లా ప్రధాన కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు ,స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,, దండా రవి,అనకాపల్లి వాణి., ఈ. ఓ మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు., దండా రవి,అనకాపల్లి వాణి., ఈ. ఓ మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకువిరుద్ధంగా రెండు రోజులు ముందే దసరా సెలవులు ప్రకటించి నఉపాధ్యాయులు.

**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 20. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఈనెల సెప్టెంబర్ 22. నుండి పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించిగా నిబంధనలకు విరుద్ధంగా అనంతగిరి మండలంలో వివిధ గిరిజనఆశ్రమం పాఠశాలకు రెండు రోజులు ముందే ఉపాధ్యాయులు సెలవులుప్రకటించడంతో ఆయా పాఠశాల విద్యార్థిని. విద్యార్థులు వారి వారి ఇల్లులకు తరలి వెళ్ళిపోయారు. రెండు రోజుల సమయం ఉన్నప్పటికీ విద్యార్థులు. విద్యార్థినిలు ఇల్లులకు చేరుకోవటంతో తల్లిదండ్రులు అవ్వక్కయ్యారు. పిల్లలకు లేని సరదా ఉపాధ్యాయులకుఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై విద్యాశాఖ మంత్రికి ప్రధానోపాధ్యాయులపై ఫిర్యాదుచేస్తామని అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడువి. శంకర్రావు ప్రజా జ్యోతి కి వివరించారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు రాచపల్లి అరుణాచలేశ్వర స్వామి దర్శనం



**అన్నవరం సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి రిపోర్టర్ బివిస్వీ ప్రసాద్** ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలోని ప్రసిద్ధ అరుణాచలేశ్వర స్వామి దేవాలయంలో నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు శ్రీ రామానంద స్వామి ఆలయ విశిష్టతను గిరిబాబుకు వివరించారు. ఆలయ నిర్మాణం తమిళనాడు అరుణాచలేశ్వర ఆలయాన్ని తలపించే విధంగా సౌకర్యాలతో తీర్చిదిద్దినందుకు గిరిబాబు, రమణ ఆశ్రమం వ్యవస్థాపకుడు శ్రీ రామానంద స్వామిని అభినందించారు. దేవాలయ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వయోజనకుల చదువుకు అక్షర ఆంధ్ర

- నిరక్షరాస్యతను తగ్గించి అక్షరాస్యతను పెంచడమే లక్ష్యం
- అక్షర ఆంధ్రా అభ్యాసకులకు శిక్షణ కార్యక్రమం
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** వయోజనలలో నిరక్షరాస్యతను తగ్గించి , అక్షరాస్యతను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అక్షర ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు.శనివారం నాడు పొందూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో నిరక్ష్యరాష్యుల కు అక్షరాలు,డిజిటల్ లిటరసీ పై పూర్తిస్థాయిలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. 100 రోజుల పాటు ప్రతీ రోజూ 2 గం.లు పాటు వారి నివాస ప్రాంతాల వద్దనే విధించేందుకు గాను మండలం లో గ్రామాల వారీగా గుర్తించిన అభ్యాసకులకు ఈ కార్యక్రమంలో శిక్షణ అందజేశారు...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా వయొజన విద్య సంచాలకులు అల్లు.సోమేశ్వర రావు , మండల స్పెషల్ ఆఫీసర్ శ్ఆర్.రఘునాద్, జిల్లా నీటి యాజమాన్య సహాయ పథక సంచాలకులు జి.హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి. డి. .సోమేశ్వరావు మాట్లాడుతూ వయొజనులైన నిరక్ష రాష్యులకు అక్షరాలు నేర్పించే కార్యక్రమము లో అందరు వాలంటీర్ లు సేవాదృక్పదం తో వాలంటరీ గా సేవలందించాలన్నారు. అధికారులు భాద్యత గా పర్యవేక్షణ చేసి 100 రోజుల కార్యక్రమాన్ని విజయ వంతం గా పూర్తి చేసి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.ఈ శిక్షణ లో ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ మేట్లు,.ఫీల్డ్ అసిస్టెంట్ల తో పాటు స్వయం శక్తి సంఘ సభ్యులు వి.ఒ. ఏలు వాలంటరీ గా నిరక్ష రాష్యులకు అక్షరాలు నేర్పించేందుకు గాను శిక్షణ పొందారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎం.పి.డి. ఓ..పొందూరు సింహాచలం,ఏ. పి.ఓ పైల. శ్రీనివాస్ ,ఏపీఎం లు రమణ మూర్తి, గురుగు బెల్లి శ్యామల రావు,రిసోర్స్ పర్సన్స్ గా జిల్లాలో శిక్షణ పొందిన ఇద్దరు ఉపాధ్యాయులు డి. ఆర్.పి.లు పాల్గొన్నారు.

# అన్నవరం పోలీసుల చాకచక్యంతో నలుగురు దొంగలు అరెస్ట్ 75 వేల చోరీ సొత్తు స్వాధీనం

**అన్నవరం సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం ఎస్డీపీవో శ్రీ హరి రాజు పర్యవేక్షణలో, ప్రత్తిపాడు సిఐ సూర్యప్పారావు మార్గదర్శకత్వంలో, అన్నవరం ఎస్ఐ జి. శ్రీహరిబాబు బృందం శనివారం కీలక ఆపరేషన్ చేపట్టింది. శంఖవరం మండలం కత్తిపూడి గ్రామ శివారులోని జంక్షన్ వద్ద నాలుగురు దొంగలను పట్టుకొని, వారి వద్ద ఉన్న రూ.75 వేల విలువైన చోరీ సొత్తు (ఒక జత వెండి పట్టీలు, ఒక వెండి చెంబు, ఒక టీవీ)ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైనవారు: పాలెపు సతీష్ (30, అగ్నికుల క్షత్రియ, రామారావుపేట, కాకినాడ) బలసాడి ధనుష్ (23, అగ్నికుల క్షత్రియ, వెంకటేశ్వర కాలనీ, కాకినాడ) బర్నికల లక్ష్మణరావు (24, కుమ్మరి, పాత బస్టాండ్, కాకినాడ) పంతాడి సత్యసాయి (19, అగ్నికుల క్షత్రియ, వెంకటేశ్వర కాలనీ, కాకినాడ) ముద్దాయిలను ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరిచినట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసును చేదించిన అన్నవరం పోలీసులను ఎస్పీ గారు అభినందించారు.



# 22 నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

**గుంతకల్లు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ రెండు వరకు దసరా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గుంతకల్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు శనివారం కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి దసరా ఉత్సవాలు ప్రారంభ మవుతాయని దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సత్యనారాయణ శర్మ, వెంకటేశ్వర శాస్త్రి, పురోహితులతో ఆలయంలో నిత్య పూజలు నిర్వహించడం జరుగుతుంది. కేసరి కుమార్ శర్మ బృందం వారు అమ్మవారికి చిత్తూరు జిల్లా ఏలుమలై నగరి నుండి తెచ్చిన పూలతో అలంకరణ మరియు తమిళనాడు కు చెందిన హరిప్రసాద్ అంబూరు వారిచే ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కావున హిందూ బంధువులంద రూ ప్రతిరోజు ఉదయం, సాయంకాలం నిర్వహించు పూజాలలో పాల్గొని పారాయ ణములను ఆలకించి ఈ ఉత్సవముల కార్యక్రమంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి అమ్మవారి కృపా కటాక్ష వీక్షణములకు పాత్రులగు దురని హిందూ బంధువు లందరిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోపా జగదీష్, గౌరవ అధ్యక్షులు చెల్లూరి. నరసింహులు, ప్రధాన కార్యదర్శి కందురి.కృపాకర్, జయంతి సూర్యనారాయణ, దేవరశెట్టి వెంకటసుబ్బయ్య, ఇల్లూరి వెంకట సోమనాథ్, గుణపూటి చంద్రమౌళి, కొప్పరపు సుబ్రహ్మణ్యం, రాజా వెంకటరమణ, గుంతా రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# లోలుగు కేజీబీవి లో దారుణం

- రెండస్తుల మేడ మీద నుండి దూకిన విద్యార్థిని
- రాత్రి 2 గంటల సమయంలో చోటుచేసుకున్న ఘటన
- ప్రమాదవశాత్తు జారుపడిందంటున్న సిబ్బంది

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం లోలుగు కేజీబీవి వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఇటీవల ప్రిన్సిపాల్ సౌమ్య తప్పుడు ఆరోపణల వివాదం జరుగగా శనివారం నాడు రాత్రి రెండు గంటల సమయంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని రెండస్తుల మేడ మీద నుండి దూకడంతో ఈ ఘటన పాఠశాలలో మరో వివాదానికి తెరలేపింది. వివరాల్లోకి వెళ్తే పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న లో లు గు కాలనీకి చెందిన సి.హెచ్ వందన శుక్రవారం అర్ధరాత్రి శనివారం వేకువజామున 2 గంటల సమయంలో పాఠశాల రెండవ అంతస్తు నుండి దూకింది. విద్యార్థులందరూ నిద్ర పోతున్న సమయంలో ఒక్కసారిగా దూకడంతో భారీ శబ్దం వచ్చింది. దీంతో విద్యార్థినులు ,పాఠశాల పి.ఈ.టి వెళ్ళి చూడటంతో తీవ్ర గాయాలతో విద్యార్థిని పడి ఉంది. వెంటనే సిబ్బంది అధికారులకు సమాచారం అవ్వడంతో అధికారుల సూచనలతో గాయపడిన విద్యార్థిని ప్రిన్సిపాల్ లలిత ,విద్యార్థిని తల్లిదండ్రులు శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. రెండు కాళ్లకు తీవ్ర గాయాలైన విద్యార్థినికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పాఠశాల సిబ్బంది ప్రమాదవశాత్తు ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని చెబుతున్నా ఇది ప్రమాదవశాత్తు కాదని మరికొందరూ అనుమానస్పద ఆరోపణలు చేస్తున్నారు. దీంతో ఘటనకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయం తెలిసిన మండల విద్యాశాఖ అధికారి 1 వాగ్దేవి రిమ్స్ ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. తన తోటి విద్యార్థికి ఈ విధంగా జరగడంతో విద్యార్థులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. పోలీసులకు వచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న పోతుగుంట రమేష్ నాయుడు

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం బోర్డు చైర్మన్‌గా నియమితులైన పోతుగుంట రమేష్ నాయుడు మంగళవారం మొదటిసారిగా స్వామివారి దర్శనానికి హాజరయ్యారు. ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి నాయకులు హిమగిరి యాదవ్, బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నగని పాపయ్య, బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు గాదుల శ్రీనివాసులు, బిజెపి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం లోలుగు ఉపహార్ ప్రాజెక్ట్ లో భాగంగా 196 మంది విద్యార్థులకు జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు టి.లక్ష్మణ రావు చేతుల మీదుగా నోటు బుక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ఏసు దాసు ,కమ్యూనిటీ ఫెసిలిటేటర్ లోపింటి అప్పారావు ,సిబ్బంది మోహన్ , ఉగాది , స్వాతి ,రాజు పాల్గొన్నారు.

## కార్పొరేట్ మంగళ షాపులను తొలగించాలని సంతకాల సేకరణ చేసిన ప్రతులను ఆర్డీవో కి ఇచ్చిన క్షవర వృత్తిదారుల



**గుంతకల్లు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ మంగళ షాపులను తొలగించాలని గుంతకల్లులో ప్రజలు,ప్రజా సంఘాల నాయకుల ద్వారా సంతకాల సేకరణ దాదాపు 3,000 మంది ప్రజల సంతకాలు చేసిన ప్రతులను మరియు క్షవర వృత్తిదారుల డిమాండ్స్ ను శనివారం ఆర్డిఓ కి క్షవర వృత్తిదారుల సంఘం నాయకులు ఇవ్వడం జరిగినది.ఈ కార్య క్రమానికి క్షవర వృత్తి దారుల సంఘం ముఖ్య కార్యదర్శి సూరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ నాయకులు స్వామి దాసు ముఖ్యఅతిథిగా హాజరై వృత్తిదారుల సమస్యల పై ఆర్డీవో కి వివరణ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో 15 రోజులుగా ఈ ఉద్యమం చేస్తున్న అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని స్పందించలేదని నాయకులు మండిపడినారు.ఇప్పటికైనా గౌరవ గుంతకల్లు నియోజక వర్గం శాసనసభ్యులు చొరవ తీసుకొని క్షవర వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మంగలి వృత్తిదారుల కు అండగా నిల బడి ఇతర కులాలు,మతాలు వారు నిర్వహిస్తున్న కార్పొరేట్ మంగళ షాపులు తొలగించా లని తెలిపారు. సాంప్రదాయ క్షవర వృత్తిని రక్షించి వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న 1500 కుటుంబాలను రోడ్డు పాలు కాకుండా కాపాడాలని డిమాండ్ చేశారు.డివైఎఫ్ రమేష్,సిపిఎం తిమ్మప్ప క్షవర వృత్తిదారుల మద్దతు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ, కోశాధికారి బ్రహ్మ,సంఘం నాయకులు అజయ్,శివ, వాసు, ఎర్రిస్వామి,చరణ్, బాల,కుమార్,స్వామి,బాల కృష్ణ,అనిల్,మురళి,పవర్ శేఖర్,గణేష్,రంగా, వీరాంజనే యులు,నరేష్,రామాంజనే యులు,మొదలుకొని నాయకులు పాల్గొనడం జరిగింది.

## బాపట్లలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పారిశు ద్ధ్య కార్యక్రమం

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా మొక్కలు నాటారు






**బాపట్ల సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా బాపట్ల పట్టణం 3వ వార్డులో శనివారం విస్తృతంగా పారిశుద్ధ్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల జనసేన సమన్వయకర్త శివ నారాయణ, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి పాల్గొన్నారు. వీరందరూ కలిసి మొక్కలు నాటడమే కాక చెత్తను స్వయంగా తొలగించడం ద్వారా ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా మారడమే కాక, పర్యావరణ పరిరక్షణకు కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల బాధ్యతగా వ్యవహరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరావు మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైఎస్ఆర్ సిపి పాలనలోనే దళితులకు సంపూర్ణన్యాయం...







**దళితుల వ్యతిరేక కూటమి ప్రభుత్వం...**
**జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడమే దళితుల లక్ష్యం కావాలి...**

అన్నమయ్య జిల్లా రాజంపేట లోని ఆకేపాటి ఎస్టేట్ నందు జరిగిన వైఎస్ఆర్ సీపీ జిల్లా ఎస్ సి సెల్ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్,రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షుడు టి జె ఆర్ సుధాకర్ బాబు, ఎస్ సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు, జిల్లా అధ్యక్షుడు కమలాకర్ తదితర నేతలు

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాజంపేట లోని ఆకేపాటి ఎస్టేట్ నందు అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్ సిపి ఎస్ సి సెల్ కార్యవర్గ సమావేశం శనివారం సాయంత్రం వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్,రాష్ట్ర ఎస్ సి సెల్ అధ్యక్షుడు టి జె ఆర్ సుధాకర్ బాబు, ఎస్ సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు, జిల్లా అధ్యక్షుడు కమలాకర్ తదితర ఎస్ సి నేతలు పాల్గొన్నారు.ముందుగా డా బి ఆర్ అంబేద్కర్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమిష్టి కృషితో జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం.. ఎస్ సి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు సైనికుల్లా పనిచేయాలి: వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి సమిష్టి కృషితో జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. దళితులకు పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలను మాజీ సీఎం జగన్ అందించారన్నారు. కూటమి ప్రభుత్వ పాలన దాడులు, అరాచకాలతో కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఎన్నో అరాచక సంఘటనలు జరుగుతున్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు .రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. నంది కొట్కూరులో ఒక బాలిక అత్యాచారానికి గురైతే ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. సుగాలి ప్రీతి విషయంలో జగన్ విషయంలో తమకు న్యాయం జరిగిందని, చంద్రబాబు పాలనలో న్యాయం జరగలేదని వారి తల్లిదండ్రులే చెప్పుచున్నారన్నారు.అనంతపురం లో ఓ మహిళను పధ్నాలుగు మంది వేధిస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.అన్ని వర్గాల ప్రజల మధ్య చంద్రబాబు చిచ్చుపెడుతున్నారన్నారు. రాష్ట్ర రాజధానిలో 200 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని గత జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం ఆ విగ్రహాన్ని తొలగించడానికి కుట్రలు పన్నుతోందన్నారు. జై భీమ్ సినిమా మంచి సందేశాత్మక సినిమా అని తాను ఎంఎల్ఏ గా ఉన్న సమయంలో అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. దళితులకు న్యాయం జరిగిందంటే గతంలో ఇందిరాగాంధీ, వైఎస్ఆర్ హయాంలలో జరిగిందని, నేడు జగన్ హయాంలో జరిగిందన్నారు.వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వస్తే కార్యకర్తలకే పెద్దపీట రానున్న రోజుల్లో వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి వస్తే కార్యకర్తలకే పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.జగన్ 2. పాలన వస్తుందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పాలనలోకూటమి విఫలం: వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ ఆకేపాటి అమరనాథ రెడ్డి కూటమి ప్రభుత్వం పాల నలో విఫలమైందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి అన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను,ఎన్నికల హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.విద్యార్థులు, నిరుద్యోగులను అబద్ధపు హామీలతో కూటమి నేతలు నిలువునా ముంచారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనపై ఎస్సీ, ఎస్టీ దళిత సామాజిక వర్గాలను చైతన్యం చేయా ల్సిన బాధ్యత ఎస్సీ అనుబంధ విభాగాల నాయకులపై ఉందన్నారు.మెడికల్ కళాశాలను ప్రయివేట్ పరం చేసి, పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం వైద్య విద్యను దూరం చేస్తోందన్నారు. ఎస్ సి ల సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం: ఎస్ సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ బాబు ఎస్సీ సామాజిక వర్గాలు అంటే కేవలం ఓటు బ్యాంకు మాత్రమే కాదు ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు గట్టిగా తలచుకుంటే కోరుకున్న వారిని ప్రభుత్వంలో నిలబెట్టగలరని వైఎస్ఆర్ సిపి ఎస్ సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ బాబు అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు విద్యను దూరం చేసిన చంద్రబాబు ఇప్పుడు పీపీపీ విధానంతో ప్రైవేట్ పరం చేసి పేదలకు వైద్యం దూరం చేయాలని చూస్తున్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఆత్మగౌరవంతో బతికిన ఎస్సీ సామాజిక వర్గాలు ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీలకు చెందిన 50వేల పింఛన్లు తొలగించిందన్నారు. ఉచిత హామీలతో చంద్రబాబు మోసం చేశారన్నారు. ఎస్సీల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. ఎస్సీ. ఎస్టీలను ఉప ముఖ్యమంత్రులను చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. డీబీటీ విధానం లో రాష్ట్రంలోని ఒక్క ఎస్సీ సామాజిక వర్గానికి రూ. 9,154 కోట్ల ఆర్థిక ప్రయోజనం కల్పించారన్నారు. జగన్ మోహన్రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని, లేదంటే నష్టపోతామన్నారు. చంద్రబాబు సీఎం.. మన దౌర్భాగ్యం: ఎస్ సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరావు మనిషిగా పుట్టాలను కునేవాడె వ్వడైనా దళితుడుగా పుడతాడా అన్న చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రం లో సీఎంగా ఉండటం మన దౌర్భాగ్యమని వైఎస్ఆర్ సిపి ఎస్ సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు అన్నారు దళితుల కోసం రూ.50వేల కోట్లు ఖర్చుచేసింది జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు కూటమి పాలనలో పేదలు, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీలపై దాడులు పెరిగాయి: మదనపల్లె ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు పెరిగిపోయాయని మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ అన్నారు. 2029 ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డిని సీఎం చేయడమే మనందరి లక్ష్యంకావాలన్నారు.ఇంకా పలువురు ఎస్ సి నేతలు ప్రసంగించారు. జై భీమ్, జై జగన్ నినాదాల హోరు... సమావేశం ఆద్యంతం జై భీమ్, జై జగన్, జోహార్ వైఎస్ఆర్ నినాదాలతో హోరెత్తింది. జిల్లా ఎస్ సి కార్యవర్గ సమావేశానికి రాయచోటి నియోజక వర్గం నుండి తరలివెళ్లిన ఎస్ సి నాయకులు, కార్యకర్తలు. రాజంపేట లో జరిగిన జిల్లా ఎస్ సి కార్యవర్గ సమావేశానికి రాయచోటి నియోజక వర్గం నుండి మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ సి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి చుక్కా అంజనప్ప, ప్రకాష్ నగర్ కాలనీ సర్పంచ్ మోహన్, మాజీ ఎంపీటిసి సగినాల శివ శంకర్, వైస్ ఎంపిపి బాబు,రాచపల్లె మహేశ్వర రెడ్డి, రాయచోటి నియోజక వర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు అంకె ఆంజనేయులు,ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు: రామ్మోహన్ (సంబేపల్లె), రెడ్డయ్య (గాలివీడు), నాగరాజు (లక్కిరెడ్డిపల్లె), సురేష్ (రామాపురం), రెడ్డయ్య (రాయచోటి ) , శ్రీనివాసులు (రూరల్ మండలం), ఆంజనేయులు (చిన్నమండెం),జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీహరి,రాజకుమార్, గంగులయ్య, వాసు, కార్యకర్తలు చలపతి, నాగరాజు, ఆంజనేయులు, నాగార్జున, గణేష్, సీతారాం, హరి ప్రసాద్, పవన్, గంగాధర్, నాగార్జున, రెడ్డేయ్య, ఓబులేసు, ప్రసాద్,నాగయ్య, రెడ్డెప్ప,ఆంజనేయులు, బాబు, సాయికుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# పట్టుదలతో కష్టపడితే ఉన్నంత శిఖరాలు చేరుకోవచ్చు

: కళాశాల కరస్పాండెంట్ శ్రీ కేసి హరికుమార్ వెల్లడి



**గుంతకల్లు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు పట్టుదలతో ఇష్టపడి, కష్టపడితే ఉన్నంత శిఖరాలు చేరుకోవచ్చునని శ్రీ శంకరానంద గిరి స్వామి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కేసి హరికుమార్ విద్యార్థులకు వెల్లడించారు. శనివారం స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో మేనేజ్ మెంట్ విభాగం ( బీ .బీ .ఏ) ఆధ్వర్యం లో ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీ.బీ .ఏ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ కే.సీ. హరికుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధన తో కష్టపడి చదివితేనే విజయం సాధించగలరని ఆయన తెలిపారు. జూనియర్ విద్యార్థు లకు ,సీనియర్ విద్యార్థులు మార్గదర్శనం చేసి, వారితో స్నేహభావంతో మెలగాలన్నా రు.విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో శ్రమించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.కళాశాలలో అన్ని ప్రమాణాలు ఉన్నాయని విద్యార్థులు వాటిని సద్విని యోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.బీబీఏ కోర్స్ ద్వారా విద్యార్థులకు అనేక అవకాశా లు ఉన్నాయని ఆయన తెలిపారు. కావున ఈ కోర్స్ ను చదివిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు .విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.సురేష్ బాబు,డాక్టర్ వరప్రసాద్, శ్రావణి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అద్వాన రహదారితో ప్రజల అవస్థలు.


పట్టించుకోని అధికారులు.

తక్షణం రోడ్డు వేయాలంటూ ప్రజలు డిమాండ్.




**పోడూరు, సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలం జుత్తుగ గ్రామం నుండి పెనుమంట్ర గ్రామం వరకు ఉన్న జిల్లా పరిషత్ రహదారి పెద్దపెద్ద గోతులతో రోడ్డు పూర్తిగా పాడైపోయిందని ప్రజల తమ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డును వెంటనే జిల్లా పరిషత్ ప్రజా ప్రతినిధులు అధికారులు జోక్యం చేసుకొని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ జుత్తిగ గ్రామ శాఖ శనివారం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ జుత్తుకు నుండి పెనుమంట్ర వరకు నిత్యం రాకపోకలు ఈ రోడ్డు మాకు దిక్కు అని ఈ రోడ్డు బాగా పాడైపోయిన కారణంగా రాత్రి సమయంలో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు రోడ్డు నిర్మాణం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జుత్తిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి కర్రీ సోమిరెడ్డి . సభ్యులు సుబ్బారావు. వెంకట్రావు . వెంకటేశ్వరరావు. పి వెంకన్న పి సత్యనారాయణ కె సుబ్బారావు జె వెంకటేశరవు బి రాము బి దానేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గేదెల మరణాలకు గల వ్యాధి ని గుర్తించిన అధికారులు



**తాళ్లపూడి, సెప్టెంబర్20, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్ళపూడి మండలం పెద్దేవం గ్రా మంలో గేదెలలో అంతు చిక్కని వ్యా ధితో సతమతమవుతున్న రైతుల కు కొంత ఊరట లభించిందని చె ప్పుకోవచ్చు. అంపిస్టో మియాసిస్ థైలేరేయా సిస్ వ్యాధిగా తేలిందని జబ్బు భారిన పడిన జంతువులకు వైద్యం అందించడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. అంతే కాకుం డా పెద్దేవం గ్రామంలో ఉన్న మిగతా పశువులకు వ్యాధు లు సోకకుండా సచివాలయ సిబ్బంది మందులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. రై తులు ఆందోళన పడవద్దని అన్నా రు. స్థానిక ఎమ్మెల్యే గేదెల మరణా లపై అసెంబ్లీలో కూడా చర్చించ డం జరిగింది

## ప్రమాదకరంగా వడలి నుండి పెనుగొండ ఆర్ అండ్ బి రహదారి.

భయాందోళనలో వాహన దారులు.




**పోడూరు, సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకటేష్ ).** వాహనదారులకు, ప్రయాణికులకు వాడలి గ్రామం నుండి పెనుగొండ వరకు విస్తరించిన ఆర్ అండ్ బి రహదారి గోతులతో అద్వానం గా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు.వర్షం వస్తే వాహనదారులు ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని,వెంటనే రహదారిని మరమ్మతులు చేసి రక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. సందర్భంగా ఇటీవల వర్షంనీరు నిండిన గోతులలో పడి పలువురు వాహనదార్లు కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్నారని సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి ఎస్కె పాదుషా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వలన పెద్ద పెద్ద గోతులు, చిన్న గోతులో పడిన ఆటో, మోటార్ సైకిళ్లు రోడ్డు ప్రక్కన మార్జిన్లో దిగుబడి పలువురు నష్టపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నా రోడ్డు వేయకపోవడం దారుణం అన్నారు.అధికారులు స్పందించి తక్షణం ఆర్ అండ్ బి రహదారిని సర్వే చేసి గోతులు పూడ్చి రోడ్డు నిర్మాణం చేయాలని, ప్రయాణికుల, వాహనదారుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వడలి గ్రామ కార్యదర్శి ఆవుల శ్రీనివాస్, సిపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ వెంకటేశ్వరరావు, పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

## సంక్షేమం ప్రతి ఒక్కరికి అభివృద్ధి ప్రతి గ్రామానికి

వీరబల్లి మండలంలో స్మార్ట్ కార్డు పంపిణీ చేసిన రాజంపేట టీడీపీ ఇన్చార్జి చమర్తి



**వీరబల్లి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ప్రతి ఒక్కరికి సంక్షేమం, గ్రామానికి అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో కుటుంభ ప్రభుత్వం పని చేస్తుందని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాజంపేట నియోజకవర్గ వీరబల్లి మండలంలో పెదవీడు గ్రామం పుత్తవాళ్ళపల్లి తాటికుంటపల్లి గ్రామపంచాయతీ నాయిని వారి పల్లి నందు ఆయన రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే నీటి సమస్యతో బాధపడుతున్న వారికి సమస్య పరిష్కారానికి తర్వాత చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, ముఖ్యంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామని, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనాలతో పాటు, ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూ, భవిష్యత్తులో వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజలు కూడా అంతే స్మార్ట్ గా ఆలోచించి కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో పలు శాఖలకు సంబంధించిన అధికారులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుత్తావాండ్ల పల్లె సమీపంలో మాండవ్య నది ఒడ్డున ఉన్న రోడ్డు వరద నీటిలో మునిగి తెగిపోయింది



**వీరబల్లి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** వీరబల్లి మండలం పుత్తావాండ్ల పల్లె సమీపంలో మాండవ్య నది ఒడ్డున ఉన్న రోడ్డు వరద నీటిలో మునిగి, భాగంగా ధ్వంసమైంది. ఈ రోడ్డు ధ్వంసం కారణంగా వీరబల్లి కు వచ్చు మూడు గ్రామాల ప్రజలకు బాహ్య రవాణా సమస్యలు ఏర్పడాయి.సోమవరం, పెద్దివీడు, వంగిమళ్ళ గ్రామాల ప్రజలు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. ప్రస్తుత పరిస్థితి స్థానికుల రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేస్తూ, ప్రభుత్వ శ్రద్ధ అవసరమని ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

# రాయచోటిలో భారీ వర్షాల వల్ల చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర రవాణా,





యువజన క్రీడాశాఖల శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం తరపున మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రకటన

మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా 1 లక్ష రూపాయల తక్షణ సహాయం అందజేత

భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ

**రాయచోటి, సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటిలో భారీ వర్షాల వల్ల చనిపోయిన వారి కుటుంబాలను శనివారం ఉదయం రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ లు పరామర్శించారు. రాయచోటిలో సెప్టెంబర్ 19న రాత్రి భారీ వర్షం కారణంగా గల్లంతైన బాలిక యామిని కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. అదే విధంగా ఎస్. ఎన్ .పురంలో మృత్యువాతపడిన ముగ్గురు కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి 5 లక్షల ఆర్థిక సహాయం అందజేయబడుతుందని ప్రకటించారు. అదనంగా మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా తక్షణ సహాయం కోసం 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. భారీ వర్షం కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా ఎస్పీ ధీరజ్ లు పరిశీలించారు. భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికారిక యంత్రాంగం తగిన చర్యలు చేపట్టాలని మంత్రి మండిపల్లి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి తాసిల్దార్ నరసింహాకుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నీటి కాలువల్లో కొట్టకపోయి మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

సిపిఐ -నేతలు మహేష్, సిద్ధిగాల్ల శ్రీనివాసులు డిమాండ్



**రాయచోటి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటి గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను కారణంగా డ్రైనేజీ నీటిలో పడి కొట్టకపోయినా కుటుంబాల వారికి ప్రభుత్వము నుండి 25 లక్షల చొప్పున ఎక్స్రేషియా చెల్లించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీని గ్రేడ్ వన్, మున్సిపాలిటీ గా అప్గ్రేడ్ చేసి అభివృద్ధి చేస్తున్నామని, నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్ద బహిరంగ సభ పెట్టి 3000 కోట్ల రూపాయలు నిధులు ప్రకటించారు, కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ గాని కాలువల పూడికలు రోడ్ల వెడల్పు చేయకపోవడంతో చిన్నపాటి వర్షం పడిన వీధులు మురికి కుంటలా మారిపోతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా అనేక ద పాలుగా పోరాటాలు నిర్వహించిన పాలకులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు, కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదని ఇప్పటికైనా అండర్ డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల వెడల్పు, ఆక్రమణకు గురైన, డ్రైనేజీ కాలువలు, మాండవ్య నది ఆక్రమణలు తొలగించి, రక్షణ గోడ నిర్మించాలన్నారు, తక్షణం మృతుల కుటుంబాలను ఆదుకొని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు


# సూర్యలంక బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష



**బాపట్ల సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈ నెల 26 నుండి 28 వరకు సూర్యలంకలో జరగబోయే బీచ్ ఫెస్టివల్ వేడుకలు వైభవంగా, జయప్రదంగా జరగాలని జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫెస్టివల్ తొలి రోజు 2 లక్షల మంది పర్యాటకులు హాజరవుతారని అంచనా వేస్తున్నందున ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రత్యేక మార్గాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. 80 ఫుడ్ కోర్టులు, 1015 వేల సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ప్లాస్టిక్ వినియోగం లేకుండా పర్యావరణహిత చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలను ఆకట్టుకునేలా లేజర్ షో, అడ్వెంచర్ స్పోర్ట్స్‌లో పారా గ్లైడింగ్, కయాకింగ్, స్పీడ్ బోట్, ఫోర్ వీలర్ రైడ్స్, ఎగ్జిబిషన్లు ప్రత్యేక ఆకర్షణలుగా ఉండనున్నాయని కలెక్టర్ చెప్పారు. ప్రజలకు ఆడుకునే ప్రదేశాలు, ఆటల సమయాలు, సౌకర్యాల వివరాలు ప్రచార బోర్డులలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం మెరైన్ పోలీసులు, అగ్నిమాపక శాఖ, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, ఆహార పదార్థాల నాణ్యతపై ఫుడ్ ఇన్స్పెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రధాన వేదిక బాధ్యత బాపట్ల ఆర్డీఓకు, హెలిప్యాడ్ బాధ్యత చీరాల ఆర్డీఓకు అప్పగించారు. ఫుడ్ కోర్టుల పర్యవేక్షణకు డి.ఎస్.ఓ ఇంచార్జిగా ఉంటారని తెలిపారు. ప్రతి రోజు క్షేత్రస్థాయి పరిశీలన, సమీక్ష సమావేశాలు జరుగుతాయని, అధికారులు పూర్తి చిత్తశుద్ధితో పని చేస్తే సూర్యలంక బీచ్ ఫెస్టివల్ బాపట్ల జిల్లా చరిత్రలో నిలిచిపోతుందని కలెక్టర్ వినోద్ కుమార్ నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, ఉప కలెక్టర్ సాయి బాబా, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## వరదనీటిలోకొట్టుకుపోయి మృతి చెందడం దురదృష్టకరం.. బాధాకరం...

రామాపురం మండలం పాలన్నగారిపల్లె కు చెందిన తల్లీ కొడుకుల భౌతికకాయాలను సందర్శించి నివాళులు అర్పించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో శుక్రవారం నాడు కురిసిన భారీ వర్షాల వల్ల నలుగురు వ్యక్తులు వరద నీటిలో కొట్టుకుపోయి, మృతి చెందారు. ఈ మృతుల్లో రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీ లో నివాసం ఉన్న రామాపురం మండలం చిట్లూరు గ్రామం పాలన్నగారిపల్లె ఫక్కీరు పల్లె కు చెందిన షేక్ మునీరా, మరియు ఆమె కుమారుడు ఇలియాస్ లు వున్నారు. తల్లీ కొడుకుల మృతదేహాలను శనివారం పాలన్న గారిపల్లె ఫక్కీరుపల్లె లో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి,ఓదార్చారు. కన్నీటితో విలపిస్తున్న కుటుంభ సభ్యులను చూసి ఆయన తీవ్ర దిగ్ర్భాంతికి గురయి ఆవేదన వ్యక్తం చేశారు. వారి మృతి పట్ల సంతాపం తెలిపి,వారి కుటుంభ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు తోడుగా ఉంటామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, రాయచోటి పట్టణ కన్వీనర్ నవాజ్, సర్పంచ్ రామాంజులు, మాజీ ఎంపిటిసి హరినాధ రెడ్డి, జిల్లా మైనారిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు రసూల్, అమరనాధ రెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత!



**రాయచోటి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారి ఆదేశాలు, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి మార్గదర్శకత్వంలో, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పోలీసుల ముఖ్య సూచనలుమైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ సీటు బెల్ట్ ధరించాలి. అతివేగం ప్రమాదకరం నెమ్మదిగా నడపండి. మద్యం సేవించి డ్రైవ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు. సురక్షితమైన ప్రయాణం కోసం రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు.

## 41వ ఆర్ పి ఎఫ్ రైసింగ్ డే సందర్భంగా పట్టణంలో ర్యాలీ





**గుంతకల్లు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నిబద్ధత,ధైర్యం మరియు సంరక్షణతో గర్వించదగిన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రయాణీకులను రక్షించడం నుండి దేశం యొక్క కీలకమైన రైలు ఆస్తులను రక్షించడం వరకు, రైల్వే భద్రతకు ఆర్పిఎఫ్ మూలస్తంభంగా ఉందని దక్షిణ మధ్య రైల్వే/సికింద్రాబాద్ ఉప ప్రధాన భద్రతాధికారి చేతనానంద్ సింగ్ అన్నారు. శనివారం రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్ పి ఎఫ్) 41వ రైసింగ్ డే సందర్భంగా గుంటకల్లు విభాగ భద్రతా కమిషనర్ ఆకాశ్ కుమార్ జైస్వాల్ నాయకత్వంలో, ఆర్‌పిఎఫ్/రేణిగుంట సహాయ భద్రతా కమాండెంట్ రాజగోపాల రెడ్డి పర్యవేక్షణలో గుంటకల్లు పట్టణంలో ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీకి దక్షిణ మధ్య రైల్వే/సికింద్రాబాద్ ఉప ప్రధాన భద్రతాధికారి చేతనానంద్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 30 మంది ఆర్‌పిఎఫ్ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం, అన్ని ఆర్‌పిఎఫ్ సిబ్బంది తిమ్మనచర్ల సమీపంలోని "అనురాగ వృద్ధాశ్రమం"లో వృద్ధులకు పండ్లు విరాళంగా అందించా రు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్/గుంటకల్ ఇన్స్పెక్టర్ వసంతరావు మరియు ప్యాసింజర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ అమిత్ కుమార్ ఝా కూడా పాల్గొన్నారు.

## బాపట్ల కొత్త కలెక్టర్, ఏపీ మాల చైర్మన్ సమావేశం:

ఎస్సీ కార్పొరేషన్ భద్రతపై సార్వత్రిక చర్చ



**బాపట్ల సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డా. వి. వినోద్ కుమార్ ని వారి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాల కార్పొరేషన్ చైర్మన్ డా. పెదపూడి విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనా, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది. సమావేశంలో ప్రధానంగా ఎస్సీ కార్పొరేషన్ ఆస్తుల పరిరక్షణ, దాని సరిగా నిర్వహణ, బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన చర్చ జరిగింది. అలాగే జిల్లా లోని ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సమన్వయం, ఇలాకా స్థాయిలో సమస్యలపై కూడా కీలకమైన చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త శివన్నారాయణ , స్థానిక జనసేన నాయకులు పాల్గొని ప్రాంతీయ అభివృద్ధి, సామాజిక సంక్షేమ అంశాలపై వారి సూచనలను తెలిపారు. కలెక్టర్ డా. వినోద్ కుమార్ , ప్రతీ అభిప్రాయాన్ని సానుకూలంగా స్వీకరించి, జిల్లా ప్రగతికి దోహదం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రకటించారు. జిల్లా పరిపాలన, అభివృద్ధి, కార్పొరేట్ ఆస్తుల పరిరక్షణకు సంబంధించిన అంశాల్లో ఈ సమావేశం ప్రత్యేక ప్రాధాన్యత కలిగింది. అధికారులు, రాజకీయ మరియు సామాజిక నాయకుల మధ్య ఈ విధమైన సార్వత్రిక చర్చలు జిల్లా స్థాయి సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలను ఏర్పరచుతాయి. ఈ కార్యక్రమంలో ఆ బాపట్ల జనసేన పార్టీ లీగల్ సెల్ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యురాలు జిడుగు విజయ మాధురి తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మరియు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలి.

**షెల్టర్ పాయింట్లు మరియు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**రాయచోటి, సెప్టెంబర్ 20:** అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మరియు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్నమయ్య జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.మదనపల్లె రాజంపేట సబ్ కలెక్టర్లు, రాయచోటి ఆర్డీవో, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీడీవోలతో... భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు.జిల్లాలో అత్యధిక వర్షపాతం వల్ల పొంగి ఉన్న వాగులు వంకలు దగ్గరికి ప్రజలుకోకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల వల్ల తెగిపోయే రహదారుల దగ్గర మరియు కల్వతుల దగ్గర హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను వెంటనే నిలిపివేయాలన్నారు.భారీ వర్షాల వల్ల మంచినీరు కలుషితమయ్యే ప్రమాదం ఉన్నందున మంచినీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండే తీసుకోవాల్సిన చర్యలను వెంటనే తీసుకోవాలని రాయచోటి రాజంపేట మదనపల్లె బి కొత్తకోట మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో కలుషితమైన నీరు ప్రజలు తాగకుండా చూడాలని ఆదేశించారు. వృద్ధులకు మహిళలకు చిన్న పిల్లలకు ఇబ్బంది కలగకుండా... షెల్టర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గ్రామానికి ఒక షెల్టర్ కేంద్రం మ్యాప్ అయ్యేలా చూడాలన్నారు. ఈ కేంద్రాలలో అవసరమయ్యే ఆహారము మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు కలిగే అనారోగ్య ఇబ్బందులు దృష్ట్యా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని మలేరియా టైఫాయిడ్ లాంటి



వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఆశా వర్కర్లు మరియు ఏఎన్ఎం లను వినియోగించుకొని తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటిలో కొట్టుకుపోతున్న తల్లీ కొడుకులను కాపాడేందుకు ప్రాణత్యాగం చేసిన గణేష్ గర్వించదగిన యువకుడు..

**బొట్లచెరువు లోగణేష్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణాన్ని శుక్రవారం నాడు కుదిపేసిన భారీ వర్షాలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. వరద బీభత్సంలో నలుగురు అమూల్యమైన ప్రాణాలు కోల్పోయారు.ఈ దుర్ఘటనలో అసమాన ధైర్యంతో ముందుకు వచ్చి ప్రాణత్యాగం చేసిన యువకుడు బొట్లచెరువు గ్రామానికి చెందిన గణేష్ (30).రాయచోటి పట్టణంఎస్ఎన్ కాలనీలో మాలిక్ మసీదు సమీపంలో వరద నీటిలో కొట్టుకుపోతున్న తల్లీ కొడుకులను కాపాడేందుకు గణేష్ చేసిన ప్రయత్నం చివరకు అతని ప్రాణాలనే బలిగొంది. ఈ త్యాగం వ్యక్తిగతంగా కాకుండా, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.గణేష్ భౌతిక కాయాన్ని శనివారం నాడు స్వగ్రామమైన బొట్లచెరువుకు తీసుకెళ్లారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి బొట్లచెరువు కు వెళ్లి గణేష్ భౌతిక కాయాన్ని సందర్శించి అశ్రునివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతన ప్రాణాలకంటే ఇతరుల ప్రాణాలను ముఖ్యంగా భావించిన గణేష్ స్ఫూర్తిదాయకుడన్నారు. అతని త్యాగం ప్రతి ఒక్కరికీ గర్వించదగినదన్నారు. గణేష్ లాంటి వ్యక్తులు కేవలం తమ కుటుంబాలకు మాత్రమే కాదు సమాజానికే ఆదర్శమన్నారు. విలపిస్తున్న కుటుంబ సభ్యులను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి, వారికి మానసికంగా ఓదార్చారు.అలాగే, వరదల



సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు .మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,పట్టణ కన్వీనర్ నవాజ్, స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకులు శంకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఖాదర్ వలీ,గుంటిమడుగు రమణా రెడ్డి, మాధవరం దివాన్, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో విస్తృతంగా కొనసాగుతున్న డ్రోన్ నిఘా నేరాలకు చెక్!





**రాయచోటి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. గారి ఆదేశాల మేరకు, రాజంపేట, మదనపల్లె, రాయచోటి సబ్ డివిజన్ పోలీసు అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా డ్రోన్ నిఘా మరింత బలోపేతం చేశారు. పట్టణాలు, శివారు ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అన్నమయ్య పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. డ్రోన్ నిఘా ముఖ్యాంశాలు: పట్టణాలు, శివారు, రద్దీ ప్రాంతాలు, నిర్మానుష్య ప్రదేశాలలో క్షుణ్ణంగా పరిశీలన. పాఠశాలలు, కళాశాలలు వదిలే సమయంలో, ఆయా ప్రాంతాల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లలో డ్రోన్ నిఘా ముమ్మరం చేశారు.నేర ప్రోన్ ఏరియాలను ముందుగా గుర్తించి డ్రోన్ల ద్వారా నిరంతరం నిఘా. కొండలు, గుట్టల్లో, పాడుబడిన భవనాలు, తోటలు, పార్కులు, నదీ తీరాలు వంటి ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి. తీసుకుంటున్న చర్యలుబహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట నిర్వహణ వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు.ఓవర్ స్పీడ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి రోడ్డు రవాణా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించి చర్యలు. ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, దొంగతనాలు, రహదారి ప్రమాదాలు నివారణకు నిరంతర పర్యవేక్షణ. హెచ్చరికలు:గంజాయి విక్రయించినా, రవాణా చేసినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు.ఎవరికైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనిస్తే వెంటనే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం ఇవ్వాలి.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి."జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చోటు లేకుండా సాంకేతికత ఆధారంగా వినూత్న చర్యలు కొనసాగిస్తాం. ప్రజలు సహకరించాలి."

## ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవద్గీత కాంపిటీషన్ లో నెగ్గిన వారికి బహుమతులు

**చిట్వేలి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిట్వేలి మండలం ఎం.రాచపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు గ్రామంలోని శ్రీ ఎన్నాపుడి స్వామి ఆలయ ప్రాంగణంలో గత ఆదివారం సెప్టెంబర్ 14వ తేదీన భగవద్గీత గురించి కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్ లో 13 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. భగవద్గీతను అనర్గళంగా చదివిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు అందజేస్తామని తెలిపారు. అలాగే క్రమం తప్పకుండా భగవద్గీత కార్యక్రమానికి వారం వారం హాజరైన వారికి కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయన్నారు. సెప్టెంబర్ 21వ తేదీ ఆదివారం ఎం.రాచపల్లి గ్రామంలో ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు బహుమతులు అందజేస్తారని తెలిపారు. ఈ






కార్యక్రమానికి రాచపల్లి గ్రామంలోని భగవద్గీత నేర్చుకుంటున్న పిల్లల తల్లిదండ్రులు, గ్రామంలోని పెద్దలు, యువత ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ వారు పేర్కొన్నారు.

## కలెక్టర్, ఎమ్మెల్యే పర్చూరులో స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు



**పర్చూరు సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని ఎమ్మెల్యే సాంబశివరావు తెలిపారు. శనివారం పర్చూరులో జరిగిన స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ తో కలిసి పాల్గొని పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మరియు కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత సమాజ ఆరోగ్యానికి మూలాధారం అని, పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రజలు మరింతగా గౌరవించాలి అని సూచించారు. రాబోయే రెండు వారంలో పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని, అవసరమైన మందులు, వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్మికులకు శాలువలు, పరికరాలు అందజేశారు. కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు, ఆర్డీఓ పి. గ్లోరియా, పంచాయతీ, మున్సిపల్ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల కొరతకు వినూత్న పరిష్కారం స్వంత జీతం నుంచి ఖర్చు చేయడానికి సిద్ధమైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్




**చిట్వేలి, సెప్టెంబరు 20 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రైల్వే కోడూరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పాల్గొన్నారు.సభలో మాట్లాడుతూ ఆయన ఒక కీలక అంశాన్ని ప్రస్తావించారు. ఇటీవల పర్యటనలో ఉపాధ్యాయులు లేకపోవడంతో మూసివేయబడిన ప్రభుత్వ పాఠశాలను గమనించానని, పిల్లల చదువు ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యమని గుర్తుచేశారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అయితే తాత్కాలికంగా సమస్యను అధిగమించేందుకు గ్రామాల్లో నిరుద్యోగ యువతను ప్రోత్సహించి బోధన చేయించడానికి తాను సిద్ధమని, అవసరమైతే వారికి తన సొంత జీతం నుంచి పారితోషికం చెల్లించేందుకు కూడా వెనుకాడనని ప్రకటించారు.ఈ నిర్ణయానికి సభలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. "పిల్లల విద్య కోసం ఎప్పటికీ కృషి చేస్తాను" అని ఎమ్మెల్యే శ్రీధర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, ఎన్డీఏకూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు.


## ప్రమాదవశాత్తు గాయపడిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిని పరామర్శించిన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి



**వీరబల్లి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** వీరబల్లి మండలం నందు పర్యటిస్తూ గురప్ప గారి పల్లి గ్రామం మాది రాజు గారి పల్లి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు రాఘవ రాజు రాజశేఖర్ రాజు ఈ మధ్యనే రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆపరేషన్ చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా గ్రామ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకొని వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్యంగా కోలుకొని ధైర్యంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు ఆయన సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు గ్రామ నాయకులు పాల్గొనడం జరిగినది.

## ఈ నెల 22 న చేర్లోపల్లె శ్రీ రెడ్డెమ్మ తల్లి ఆలయం లో దసరా నవరాత్రులుమహోత్సవాలు

**అన్నమయ్య సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్ రెడ్డి రంగారెడ్డి** అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రెడ్డెమ్మ దేవత దేవస్థానము నందు రేపటినుండి అనగా 22 న సోమవారం నుండి 02 నా గురువారం వరకు 11 రోజులు పాటు దసరా ఉత్సవాలు అత్యంత వైభవముగా నిర్వహించబడును. ఈ ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు శ్రీ అమ్మవారికి పంచామృత అభిషేకము అనంతరం ఉదయం 9 గంటలకు సామూహిక కుంకుమార్చన మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు శ్రీ శివరామకృష్ణ శర్మ గారిచే నిర్వహించబడును. పై కార్యక్రమములుఉభయదారుల సహకారంతో నిర్వహించబడునని, భక్తాదులందరూ శ్రీ అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావలెనని ఆలయ ఈవో శ్రీమతి మంజుల తెలియజేశారు.



# వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయకపోతే ఉద్యమిస్తాం:

**వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్**

**(ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం, 59/86, సిఐటియు)**





**అన్నమయ్య ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా సమావేశం రాజంపేటలో స్థానిక ఎన్జీవో హోం లో నిర్వహించడం జరిగింది. ఈ జిల్లా సమావేశం జిల్లా నాయకులు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. జిల్లా సమావేశానికి వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బందగీ సాహెబ్, అన్నమయ్య జిల్లా వీఆర్ఏల సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్, రాజంపేట సిఐటియు ఉపాధ్యక్షులు రవికుమార్ గారు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ బందగీ సాహెబ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదు. వీఆర్ఏలకు గత 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదు అన్నారు. రాష్ట్రంలో మంత్రులు ముఖ్యమంత్రులు మారుతున్నారు గాని వీఆర్ఏల కష్టాలు సమస్యలు తీర్చేవారు కనిపించడం లేదన్నారు. వీఆర్ఏలతో అక్రమ డ్యూటీలు చేయిస్తున్నారని, జీతం బెత్తడు, బండ చాకిరి చేస్తున్నారని, వీఆర్ఏలు శ్రమ దోపిడికి గురవుతున్నారని, ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేసి ప్రభుత్వ ఆదుకుంటుందన్నారు. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ చేస్తున్న ప్రదక్షణలు చేస్తున్న కనికరించడం లేదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో వీఆర్ఏల గురించి ప్రస్తావన లేదు. చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో గా ప్రభుత్వం చేస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఏళ్ల తరబడి నామినీలుగా కనిపిస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం లేదన్నారు. ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుందన్నారు. దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన వీఆర్ఏలను ఆకలి బాధల నుండి ప్రభుత్వం ఆదుకోవాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని , అటెండర్, నైట్ వాచ్మెన్ ప్రమోషన్ శాతాన్ని 70% కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరడమైనది. వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చేయకపోతే త్వరలో విజయవాడ కేంద్రంగా ధర్నాలకు సిద్ధమవుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు,సిహెచ్ చంద్రశేఖర్, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కనీస వేతనం 18000 ఇస్తానని ఎన్నికల్లో చెప్పి , ఒక రూపాయి పెంచకపోగా, సిఐటియు పోరాడే సాధించుకున్న డి ఎ 300, రికవరీ చేశారన్నారు. ఎన్నికల్లో వీఆర్ఏలు వేతనాలు పెంచుతామన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేతనాలు పెంచలేదన్నారు. తెలంగాణలో పే స్కేల్ అమలు చేయడంతో, వీఆర్ఏలకు, దాదాపు 20,000 పైగ వేతనాల అమలు అవుతున్నాయి అన్నారు. వేతనాలు పెంచకుండా, ఖాళీలు భర్తీ చేయకుండా, వీఆర్ఏలతో, నైట్ వాచ్మెన్ డ్యూటీలు, అటెండర్ డ్యూటీలు, డ్రైవింగ్ డ్యూటీలు, అక్రమంగా పనిచేస్తున్నారు అన్నారు. వాటిని తక్షణం రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, కార్మికుల పోరాడే సాధించుకున్న, 8 గంటలను రద్దుచేసి, పెట్టుకూడదారులకు అనుకూలంగా, 12 గంటలకు పెంచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కూడా, 10 గంటలకు పెంచిందన్నారు. పని గంటల పెంపుకు, లేబర్ కోడలు వ్యతిరేకంగా, పోరాడాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్ మాట్లాడుతూ, వీఆర్ఏలు ఐక్యంగా పోరాడి తమ హక్కుల సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గ్రామ సేవకుల సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న సిఐటియు మాత్రమేనని, పోరాడే సంఘాన్ని బలపరిచి, తమహక్కుల సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్జీవో హోమం నుండి, సబ్ కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వచ్చి ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. సబ్ కలెక్టర్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. తమ పరిధిలో ఉన్న అటెండర్, వాచ్మెన్లు పోస్టులు భర్తీ చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, మధు, మోడీ ప్రసాదు, లక్ష్మీకర్, మనీ, నరసింహులు, కోటి, తిరుపాలు, షేక్ ఖాదరవల్లి, లావణ్య, రత్నమ్మ, రమణయ్య ,పేరయ్య శ్రీను, బలరాం, సుబ్రహ్మణ్యం, అధిక సంఖ్యలో వి ఆర్ఎ,లు పాల్గొన్నారు .అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పచ్చదనం మరియు పరిశుభ్రతలు వేల సంవత్సరాల మన సంస్కృతిలో భాగం

**జిల్లా ప్రజలందరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలి**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య జిల్లా, సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** పచ్చదనం మరియు పరిశుభ్రత లు వేల సంవత్సరాల మన సంస్కృతిలో భాగమని, జిల్లా ప్రజలందరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం సంబేపల్లి లో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తోందని సెప్టెంబర్ మాసం మూడో శనివారం రోజు "గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. పరిశుభ్రత అనేది ఎన్నో వేల సంవత్సరాల నుండి మన సంస్కృతిలో భాగమని పాశ్చాత్య దేశాల వారు మన సంస్కృతి నుంచి పరిశుభ్రతను నేర్చుకొని అమలు చేస్తున్నారన్నారు. జిల్లా ప్రజలందరూ మొక్కలు నాటి వాటిని పెంచి జిల్లా వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఇంట్లో అవసరాలకి ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ కవర్లను వినియోగించాలని సూచించారు. అనంతరం సంబేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో మొక్కను నాటి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చివరిగా మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను కార్యక్రమంలో పాల్గొన్న వారి అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయ శాఖ అధికారి లక్ష్మీపతి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి రాధమ్మ, మండల తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి, మండల ఎంపీడీవో రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం





**పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత!**

**తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి!**

**జి.కొండూరు:(సెప్టెంబర్ 20,ప్రజా జ్యోతి రిపోర్టర్** బి.నాగేశ్వరరావు):మైలవరం నియోజవర్గం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి శనివారం నిర్వహించిన ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం - పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత, పచ్చదనం సమాజానికి ఎంతో అవసరమని, ఒక చెట్టు నాటడం అంటే భవిష్యత్తు తరాల కోసం మేలు చేయడమేనని ఆయన తెలిపారు. అలాగే పచ్చదనం-పరిశుభ్రత ప్రజలు అందరి బాధ్యత అని, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రప్రదేశ్" పథకం అనే కార్యక్రమం ద్వారా పరిశుభ్రత మరియు పచ్చదనం వలన కలిగే లాభాలను ప్రజలకు తెలియచెప్పి ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు పట్టణాలలో పారిశుధ్య కార్యక్రమాలు మరియు మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే వర్షాలు పడుతుండటం వలన త్రాగునీటి కలుషితం వలన డయేరియా లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి ప్రజలు బయటకు వెళ్ళినప్పుడు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులకు కారణం వస్తుంది కాబట్టి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి తెలిపారు. అనంతరం ఎండిఓ కార్యాలయంలో అధికారులు, నాయకులతో కలిసి ముప్పిడి నాగేశ్వరరెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సుబ్బారెడ్డి అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భర్త హత్య కేసులో భార్య,ఆమె సోదరుడు అరెస్ట

**వివరాలు వెల్లడించిన డిఎస్పి మహేంద్ర**



**మదనపల్లి, సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** కట్టుకున్న భర్త హత్యకేసులో భార్యను,ఆమె సోదరుడిని రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషనులో డిఎస్పీ మహేంద్ర అరెస్టు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన జరిపిటి రామన్న తరచూ మద్యం తాగి ఇంట్లో భార్యతో గొడవ పడేవాడు. దీనికితోడు అప్పులు ఎక్కువ కావడంతో అప్పిచ్చిన వారు ఇంటికి వచ్చి వేధింపులు చేసేవారు. దీంతో తరచూ భార్యాభర్తలు ఘర్షణ పడేవారు. ఈ క్రమంలో ఈ ఏడాది మార్చి 12వ తేదీన మద్యం తాగి వచ్చిన రామన్న భార్య రమణమ్మతో మరోసారి గొడవకు దిగాడు. ఆమెపై చేయి చేసుకోవడంతో ప్రతిఘటించిన ఆమె పప్పుగత్తితో దాడిచేస్తుంది. రామన్న కింద పడిపోవడంతో రమణమ్మ తమ్ముడు ఈశ్వర్ రుబ్బురోలు గుండుతో తలపై దాడి చేసి కొట్టడంతో రామన్న మృతి చెందాడు. దీంతో వారు మృతదేహాన్ని గోనె సంచిలో కట్టుకొని, ద్విచక్ర వాహనంలో బి.కొత్తకోట పట్టణంలోని కస్తూర్బా పాఠశాల వెనుక వైపు ఉన్న హంద్రీ-నీవా కాలువ వద్ద పూడ్చిపెట్టారు. ఈ నేపథ్యంలో మూడు నెలల తరువాత మృతుడి తమ్ముడు లక్ష్మయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన దర్యాప్తు ప్రారంభించారు. కేసులో మృతుడి భార్య రమణమ్మ,ఆమె తమ్ముడు ఈశ్వర్లు దాడి చేసే హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ మేరకు శుక్రవారం బి.కొత్తకోటకు వెళ్లి మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును చాకచక్యంగా చేదించడంలో ప్రతిభ చూపిన సిఐ రాజారెడ్డి,ఎస్ఐ రహీముల్లా,సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

## వృద్ధుల ఆరోగ్య, భద్రతపై ప్రత్యేక శిక్షణ:

**స్వచ్ఛంద సంస్థలకు మార్గదర్శకం**




**బాపట్ల సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, భద్రతపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడింది. వృద్ధాశ్రమాలు మరియు వృద్ధుల సంక్షేమ సేవలతో వ్యవహరిస్తున్న స్వచ్ఛంద సంస్థల (ఎన్జీవోలు) ప్రతినిధులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. హెరిటేజ్ ఫౌండేషన్,ఆర్ ఆర్ టి సి , హైదరాబాద్ ఆధ్వర్యంలో రవి శిక్షకులుగా వ్యవహరించి, వృద్ధుల సేవలకు అనుసరించాల్సిన ఉత్తమ విధానాలు, ఆరోగ్య, ప్రథమ చికిత్స మరియు గౌరవపూర్వక సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో పాల్గొన్న ప్రతినిధులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు బహుకరించబడ్డాయి. ఈ కార్యక్రమం వృద్ధుల సంక్షేమ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి దోహదపడుతుంది.

## నీ భాషని బట్టే, నా మాట ఉంటుంది

**పూటకూళ్ళమ్మ ఊరంతా తిరిగిందన్నట్లు జోగి రమేష్ తీరు!**

**జోగి రమేష్ పై....ఎమ్మెల్యే వసంత కౌంటర్!**



**జి.కొండూరు:(సెప్టెంబర్ 20,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు)**:ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శనివారం గొల్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన తెలియజేస్తూ బూడిద పై జరుగుతున్న వివాదంలో భాగంగా జోగి రమేష్ ఆరోపణపై ఎమ్మెల్యే వసంత కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తొందరపడి ఒక కోయిల ముందే కూసిందంట, సోమవారం అసెంబ్లీలో వీటీపీఎస్ బూడిదపై నేను ప్రశ్నించడానికి సదరు ప్రశ్న శాసనసభలో ఆమోదించబడింది. పూటకూళ్ళమ్మ ఊరంతా తిరిగిందన్నట్లు మైలవరం, పెడన, పెనమలూరు నియోజకవర్గ ప్రజలు చెప్పుతో కొట్టాక మళ్ళీ నియోజకవర్గంలోకి వచ్చి కుయుక్తులు పన్నుతున్నావా...జోగి రమేష్ అంటూ కామెంట్ చేశారు. అలాగే పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగుతున్న చందంగా....గత ప్రభుత్వ హయాంలో కౌంటర్లు పెట్టి బూడిద అమ్ముకుంది నువ్వు కాదా రమేష్ రమేష్....ఏనుగులు పోతా ఉంటే కుక్కలు మొరుగుతా ఉంటాయి అన్నట్లు కుక్కలకి నేను సమాధానం చెప్పదలుచుకోలేదన్నరు. కానీ నియోజకవర్గ ప్రజలకు వాస్తవాలు తెలియాలి కాబట్టి మాట్లాడుతున్నాను అని నీ భాషని బట్టే, నా మాట ఉంటుందని,నువ్వు నా అధిష్టానంలోని నాయకుల గురించి తక్కువగా మాట్లాడితే నేను కూడా అలాగే మాట్లాడాల్సి ఉంటుందన్నారు. బూడిద కాంట్రాక్టర్ తో కుమ్మక్కై లబ్ది పొందడానికి, కాంట్రాక్టర్ వద్ద డబ్బులు దండుకోవడానికి లారీ అసోసియేషన్ మద్య చిచ్చు రేపే ప్రణాళికలో భాగమే జోగి రమేష్ ప్రయత్నాలనీ,గత ప్రభుత్వ హయాంలో....షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలకు కూడా సొంత సామాజిక వర్గానికి చెందిన వారి దగ్గర 6లక్షల రూపాయలు లంచం తీసుకున్న వ్యక్తి జోగి అని,బుడమేరు వరదల నేపథ్యంలో నడుము లోతు నీళ్ళల్లో నిరంతరం గొల్లపూడిలో ఉండి నేను పర్యవేక్షించినప్పుడు, కనీసం పక్కింటి వైపు కూడా చూడని వ్యక్తి జోగి రమేష్ ఇతనికి నేను సమాధానం చెప్పడమే చాలా ఎక్కువ, మా నాయకులు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వసంత తెలిపారు. మా నాయకులకు సమాధానం చెప్పలేక జోగి సతమతమవుతున్నాడనీ ఎమ్మెల్యే వసంత అన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com